ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 09, ఫిబ్రవరి 2023 16 పేజీలు


## అమ్మవారి ప్రతిరూపాలు గరగలు

వైభవోపేతంగా ప్రథమ ఊరేగింపు



4లో...



# అంతా.. 'నకిలీ'లే..

నకిలీ విత్తనాలతో లబోదిబోమంటున్న రైతులు

లక్ష్మీదేవిపల్లి మండలంలో 400 ఎకరాల్లో వరి పంటకు నష్టం

వరంగల్ నుంచి వరి విత్తనాలను విక్రయించేందుకు వచ్చిన ఏజెంట్లు

ఆగ్రహించిన అన్నదాతలు... చెట్టుకు కట్టేసి దేహశుద్ధి

పోలీసులకు అప్పగింత

ఇంత జరుగుతున్నా స్పందించని వ్యవసాయ శాఖ

కొత్తగూడెం,ప్రభాతవార్త: "రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదు... రైతే దేశానికి వెన్నెముక... రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..." ఇలాంటి డైలాగ్‌లను మన ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇలా ఎవరు పడితే వారు వేదికలపై మైక్‌లు పట్టుకొని చెప్తుంటారు.. మనం వాటిని వింటూనే ఉంటాం... అయితే ఎవరికైనా ఈ మాటలు విన్నప్పుడు చాలా సందేహాలు వస్తూనే ఉంటాయి. అసలు రైతు రాజుగా ఎలా అవుతాడు..



2 లో..



2లో...

**ఖమ్మం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు దరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు దరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది.

317 జీవో ఉపాధ్యాయులకు ఉపశమనం

25 వేల మంది ఉపాధ్యాయులకు కలగనున్న ప్రయోజనం

12 నుండి దరఖాస్తుల స్వీకరణ

కోర్టు ఆదేశాలతో బదిలీలకు..

# గ్రీన్‌సిగ్నల్

రాష్ట్రంలో 317 జీవో కారణంగా ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా సీనియారిటీ తక్కువగా ఉన్న ఉపాధ్యాయులు దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. కొంత కాలంగా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఇబ్బందులకు గురయ్యారు. సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం జరగగా జూనియర్ ఉపాధ్యాయులు మాత్రం నష్టపోయారు. సదరు జీవోను అమలు చేయవద్దని గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వం వెంటనే జీవో అమలు చేయడంతో ఎంతో మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు బదిలీ కాక తప్పలేదు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2021, డిసెంబర్ 6న 317 జీవో అమలుకు శ్రీకారం చుట్టింది. స్థానికత ఆధారంగానే ఉద్యోగాల కేటాయింపు



2 లో..

గత ఓట్ల దీమాతో అంతా స్వతంత్ర అబ్యర్థులేనా అశ్వారావుపేట నుంచే ఎన్నికల శంఖారావం

వ్యక్తిగత ప్రతిష్ట పునాదిగా..

# పొంగులేటి వ్యూహం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** పొంగులేటి సస్పెన్స్.., రాజకీయ కాక పుట్టిస్తున్న విషయం తెలియంది కాదు. ఇంతకీ ఆయన ఏ పార్టీలోకి వెళాతారోనంటూ..,సమాజమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నది. "బిజెపి-షర్మిల-కాంగ్రెస్.,ఈ పార్టీల పేర్లు చెబుతూ, ఇవన్నీ ఊహలేనంటూ ఆయన మొన్న దమ్మపేట సమావేశంలో" దాదాపు కొట్టిపారేసినంత పనిచేశారు. దీంతో మరింత సందిగ్ధత ఏర్పడింది. ఐతే అంతా ఎదురుచూస్తున్న ఈ ప్రశ్నకి ఓ జవాబు కనిపిస్తున్నది. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లో వారి క్యాడర్ అప్పుడే ఎన్నికల క్యాంపెయిన్ మొదలుపెట్టేసిందనే చెప్పాలి. ఏక్షణాన్నయినా ఈ ముహూర్తం ముంచుకొస్తుందని, అందువల్ల తత్తిమా వాళ్ళంతా ఒళ్ళువిరుచుకుని బద్ధకాన్ని వదిలించుకోకముందే..,మనం చాలాదూరం వెళ్ళిపోవాలంటూ..,కొందరు కీలక ప్రతినిధులు వార్డు స్థాయిల్లో ప్రచారాన్ని ప్రారంభించేశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త దృష్టికి ఒక కీలక సమాచారం అందింది. అదేమిటో విశ్లేషిద్దాం.



16లో...

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- విద్యార్థుల గైర్హాజరుపై డీఈవో సీరియస్

- ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తేనే మంచి విద్యను అందిస్తారు



16లో...

## ప్రజలందరూ కటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా వైద్యాధికారిణి డాక్టర్

## ఆళ్లపల్లి మండలంలో గంజాయి సాగు కలకలం

-గంజాయిని విక్రయానికి తీసుకెళ్తుండగా పట్టుకున్న ఎస్సై రతీష్



8లో...

# అంతా 'నకిలీ'లే...

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతు లేనిదే రాజ్యం లేదంటే... రైతు ఆరుగాలం కష్టించి పండిస్తేనే కదా రాజ్యమంతా తినగలిగేది... అలాంటి రైతున్న నకిలీ విత్తనాలతో కుదేలవుతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదు... రైతును రాజును చేయాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని కొందరు చెప్తుంటే... అసలు రైతు రాజుగా అయితే వ్యవసాయం ఎవరు చేస్తారు... ఇలా వేదికలపై ఉపన్యాసాలు ఇచ్చే వారా..? అసలు మమ్మల్ని రాజులను చేయొద్దు బాబోయ్... మాకు మంచి విత్తనాలు, మా పంటకు గిట్టుబాటు ధర ఇవ్వండి అంటూ రైతులు వేడుకుంటున్నారు... తన పిల్లల్ని ఎలా కంటికి రెప్పలా కాపాడుకుంటాడో అలానే రైతు తన పంటను కాపాడుకుంటాడు... ఏ చిన్న చీడపీడలు, దోమపోటు ఏది కనిపించినా వెంటనే మందులు పిచికారి చేసి దాని నుంచి పంటను కాపాడుకుంటాడు... అసలు రైతు అనేవాడు ఎవరికి ఎలాంటి అన్యాయం చేయడూ... అలాంటి అన్నదాతను మోసం చేయడానికి నకిలీ కంపెనీలన్నీ పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే నకిలీ కంపెనీలు వెలుస్తున్నా అధికారులు మాత్రం ఏం చేయడం లేదు. గ్రామాల్లో విచ్చలవిడిగా ఏజెంట్ల ద్వారా నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తున్నా అధికారులు మాత్రం నెలనెలా వారి ఖాతాల్లో జీతం డబ్బులు పడుతుంటాయి ఇంకేముందిలే హాయిగా ఉందామని ఏమీ పట్టనట్లుగానే చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"అన్నా... తమ్మి... ఓ పెద్దాయనా.. బాబాయ్... పెద్దయ్య... మాది కొత్త కంపెనీ మార్కెట్‌లో మొన్ననే కొత్తగా వచ్చింది... మీరు మా విత్తనాలను వాడితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు చూడొచ్చు... మా విత్తనాలు ధర తక్కువే కానీ దిగుబడి ఎక్కువ ఇస్తుంది... మీకు పెట్టుబడి కూడా అంత కాదు... మందులు ఎక్కువ వేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే రైతుల సాదక బాదకలు తెలిసిన వాళ్లం... మేమే మంచి విత్తనాలను తయారు చేసి రైతులకు తక్కువ ధరలకు విక్రయిస్తున్నాం... వేలకు వేలు డబ్బులు పెట్టి విత్తనాలు కొనే స్థోమత లేని వారి కోసమే ఈ ఆఫర్... ఈసారి మా విత్తనాలు వేసి చూడండి... మీ పంట దిగుబడిని చూసి మీరే వచ్చే ఏడు పరిగెత్తుకుంటూ వస్తారు... మా విత్తనాల కోసం..." అంటూ గ్రామాల్లో రైతుల ఆమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు నకిలీ విత్తన వ్యాపారులు వారి



బలహీనతను పసిగట్టి నమ్మ బలికించి మరి విత్తనాలు వారికి అంటగడుతున్నారు. తీరా రైతులు పంట వేసి ఆశించిన మేర దిగుబడి రాకపోతే ఎవరినీ ఏమీ అనలేక తనలో తానే కుమిలిపోతుంటాడు. తీరా చేసిన అప్పులు తీరలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. రైతు ఇలా అన్ని రకాలుగా మోసపోవడానికి కారణం కేవలం వ్యవసాయ అధికారులేనని చెప్పకనే చెప్తున్నారు. ఎందుకంటే అసలు నకిలీ విత్తనాలు తయారవుతున్న విషయం అధికారులకు తెలుసు... గ్రామాల్లో తిరిగి అమ్ముతారని కూడా తెలుసు కానీ పట్టించుకోరు. వ్యవసాయ సీజన్‌లో గ్రామాల్లో తిరిగి అవగాహన కల్పిస్తే అసలు ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాలను కొనుగోలు చేయడు. నకిలీ విత్తనాల వల్ల నష్టపోవడని జిల్లా రైతులు చెప్తున్నారు.

### – లక్ష్మీదేవిపల్లి మండలంలో 400 ఎకరాల్లో వరి పంటకు నష్టం

జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండల రేగళ్ల, పెద్దతండా, హర్యాతండాల్లో నకిలీ వరి విత్తనాలు విక్రయించేందుకు నలుగురు వ్యకునతలు వరంగల్ నుంచి వచ్చారు.అ యితే ఈ ఏడాది వర్షాకాలంలో సదరు వ్యక్తులే నకిలీ వరి విత్తనాలను విక్రయించారు. ఈ విత్తనాలు వేసిన రైతులు సుమారు 400 ఎకరాల్లో వరి పంట నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడింది. నకిలీ విత్తనాలతోనే తమ పంట దిగుబడి రాలేదంటూ లబోదిబోమన్నారు. అయితే తాజాగా యాసంగిలో కూడా వరి సాగు చేసే రైతులకు నకిలీ విత్తనాలు అమ్మడానికి ఆదివారం సాయంత్రం హరియాతండాకు రావడంతో రైతులంతా కోపోద్రిక్తులయ్యారు. వర్షాకాలంలో తాము వేసిన వరి గింజలు మొలకెత్తలేదని, రెండు నెలలుగా తాము ఫోన్లు చేసినా సమాధానం ఇవ్వడం లేదంటూ ఒకేసారి మూకుమ్మడిగా వచ్చారు. సదరు నలుగురు వ్యక్తులను చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. వెంటనే లక్ష్మీదేవిపల్లి పోలీసులకు సమాచారం అందించి వారిని అప్పగించారు. తమకు నకిలీ విత్తనాలు ఎలా అమ్ముతారంటూ వారు నిలదీశారు. మీ వల్లనే మా పంట పూర్తిగా నష్టపోయామంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### – ఇంత జరుగుతున్నా స్పందించని వ్యవసాయ శాఖ

ప్రభుత్వ శాఖలో పనిచేసే వారంతా ఇంతేనేమో అని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే నకిలీ విత్తనాలు రైతులకు చేరి వారు పంటలు సాగు చేసి నష్టపోయిన తరువాత చావు కబురు చల్లగా చెప్పినట్లు వ్యవసాయ అధికారులు వచ్చి గ్రామాల్లో మీటింగ్‌లు పెట్టి నకిలీ విత్తనాలు కొనొద్దు... అలాంటి వారిని గ్రామాల్లో రానియవద్దంటూ చెప్తారు. ఇదేదో ముందే మాకు చెప్తే మేం నష్టపోమని రైతులు అధికారుల తీరుపై ఆగ్రహిస్తున్నారు. వరంగల్ నుంచి వచ్చి గ్రామాల్లో దర్జాగా విత్తనాలు విక్రయిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల తీరును రైతులు ఎండ గడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాల్లో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని, నకిలీ విత్తనాలతో పంటనష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేడాల చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఉపశమనం

**(మొదటి పేజీ తరువాయి..)**

జరగాలని రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికగా తీసుకోవడంతో జూనియర్లకు నష్టం జరిగిందని ఆందోళనలు చేపట్టారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బదిలీ అయిన ప్రదేశాలకు వెళ్లి జాయిన్ అయ్యారు. 317 జీవో ఆధారంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19 జిల్లాల్లో మాత్రమే బదిలీలు చేపట్టగా నష్టం జరిగిందని, జరగబోయే బదిలీల్లో తమకు అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి విన్నవించారు. తప్పని పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించారు. దీంతో రాష్ట్ర హైకోర్టు 317 జీవో ప్రకారం ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుతం చేపట్టిన బదిలీల్లో అవకాశం ఇవ్వాలని వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్పందించిన ప్రభుత్వం ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలకు ధరఖాస్తులు చేసుకోవాలని అవకాశం కల్పిస్తూ షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలకు ధరఖాస్తులు చేసుకునే వీలు కలిగింది. ఈ నెల 12 నుండి 14 వరకు ధరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ అవకాశం చేయి దాటితే తిరిగి బదిలీలు ఎప్పుడు జరుగుతాయోనని ఆందోళన చెందారు. కోర్టు ఆదేశాలతో తమకు న్యాయం జరిగిందని వారంటున్నారు. అంతే కాకుండా 317 జీవో ప్రకారం బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు గతంలో పనిచేసిన సర్వీస్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు బదిలీల మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. గతంలో పనిచేసిన ఉమ్మడి జిల్లాల్లోని సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకునే అవకాశం కలగడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో బదిలీల ప్రక్రియకు అదనంగా మరో వారం రోజులు పట్టే అవకాశం ఉంది. జనవరి 27 నుండి బదిలీలకు సంబంధించిన ధరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 59 వేల ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సీనియారిటీ జాబితాలను కూడా సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా ధరఖాస్తులు చేసుకునే షెడ్యూల్ ఈ నెల 14 వరకు ఇవ్వడంతో తిరిగి అధికారులు ధరఖాస్తులు స్వీకరించే పనుల్లో నిమగ్నమయ్యారు. జీరో సర్వీస్ నిబంధన పరిగణనలోకి తీసుకోవడం లేదు. కోర్టు ఆదేశాలను పాటిసూ ్తర జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు బదిలీల్లో అవకాశం కల్పిస్తున్నారు. మార్చి 14 నాటికి బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికారులు షెడ్యూల్‌ను రూపొం దించారు. బదిలీ, పదోన్నతులు పొందిన వారు ఈ విద్యా సంవత్సరం చివరి పనిదినం రోజున రిలీవ్ అయి బదిలీ అయిన స్థానాల్లో జాయిన్ కావాల్సి ఉంటుంది.

# వ్యక్తిగత ప్రతిష్ట పునాదిగా పొంగులేటి వ్యూహం

**(మొదటి పేజీ తరువాయి..)**

### పొంగులేటి ప్రకటించిన అబ్యర్ధులంతా స్వతంత్రులేనా ?

అందుతున్న సమాచారం ప్రకారం పరిశీలిస్తే..,ఎన్నికలు పూర్తయ్యేదాకా "పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏరాజకీయ పార్టీలోనూ చేరరని" తెలుస్తున్నది. మరి ఏం చేస్తారనే ప్రశ్న వెంటనే ఎదరవుతుంది. అందుకు చరిత్రే సమాధానంగా నిలబడుతున్నది. ఈనాడున్న రాజకీయ ఒరవడిలో ఇండిపెండెంట్లుగా నిలబడి కలబడగలరా ? అనే సందేహాలు సహజంగా కలుగుతాయి. ఐతే 2014లో నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా యావత్ ఎన్నికల్లోని ఓటింగ్ సరళిని ఒక్కసారి గమనిస్తే..,నిజంగా పొంగులేటి వ్యూహం ఇదేనేమో అనిపించకమానదు. అప్పటి ఖమ్మం పార్లమెంట్




ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిని నుంచి నిలబడ్డ శ్రీనివాసరెడ్డి, టిడిపి అబ్యర్థి నామా.నాగేశ్వరరావు మీద 11,974 ఓట్ల ఆధిక్యంతో గెలుపొంది ఏకంగా పార్లమెంట్ మెంబర్ అయ్యారు. పొంగులేటికి 4లక్షల21వేల957, నామాకి 4లక్షల 9వేల 983 దక్కాయి. అలానే జిల్లాల్లో ఈ వైఎస్ఆర్‌సిపి గెలుచుకున్న వైరా–అశ్వారావుపేట–పినపాక అసెంబ్లీ నియోజకవర్గాల ఓటింగ్ ని కూడా చూద్దాం. ముందుగా పినపాకని గమనిస్తే, వైఎస్ఆర్ నుంచి నిలబడ్డ పాయం.వెంకటేశ్వర్లుకి 42475 (31.53శాతం), టిఆర్ఎస్ అబ్యర్ధి డాక్టర్ ఎన్.శంకర్‌కి 28410 (21.09శాతం) ఓట్లు రాగా..,పాయం వెంకటేశ్వర్లు ఏకంగా 10శాతానికి పైగా ఆధిక్యంతో గెలుపొందారు. అలానే వైరా నియోజకవర్గం. ఇక్కడి వైఎస్ఆర్‌సిపి అబ్యర్థి భానోత్ మదన్‌లాల్‌కి 59318 (40.35శాతం) ఓట్లు దక్కగా, టిడిపి అబ్యర్థి భానోత్.బాలాజీ కి 48735 (33.15శాతం) ఓట్లు పడ్డాయి. 7శాతానికి పైగా ఓట్ల ఆధిక్యంతో వైఎస్ఆర్ గెలిచింది. అశ్వారావుపేట నియోజకవర్గం సంగతి చూస్తే..,ఈ పార్టీతరఫున నిలబడ్డ తాటి.వెంకటేశ్వర్లుకి 49546 (34.49శాతం), టిడిపి అబ్యర్థి మెచ్చా.నాగేశ్వరరావుకి 48616 (33.84శాతం) రాగా, ఒకశాతానికి పైగా ఓట్లతో తాటి ఎంఎల్ఎ అయ్యారు. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న వగ్గెల మిత్రసేనకు ఈసారి కేవలం 10.51 శాతం ఓట్లను మాత్రమే దక్కించుకున్నారు. ఇవికూడా ఇక్కడ వైఎస్ఆర్‌సిపికి తోడయితే మెజారిటీ ఇంకా పెరిగి ఉండేది. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కూడా ఈ పార్టీ నిలబడింది. ఐతే టిడిపి అబ్యర్థి సండ్ర వెంకటవీరయ్య చేతుల్లో కేవలం ఒకశాతానికి పైగా ఓట్లతో మాత్రమే ఈ వైఎస్ఆర్‌సిపి అబ్యర్థి మట్టా.దయానంద్ ఓటమిపాలయ్యారు. ఈయనకు 73005, సండ్రకి 75వేల490 ఓట్లు రాగా 2వేల485ఓట్ల స్వల్ప తేడాతో దయానంద్ ఓడిపోయారు. కాంగ్రెస్ నుంచి నిలబడ్డ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ కూడా ఏకంగా 30వేల105 ఓట్లు (15.82శాతం) దక్కించుకోవడంతో వైఎస్ఆర్‌సిపి నష్టపోయింది. లేకపోతే ఇక్కడా విజయం సాధించి ఉండేవారు. అదేవిధంగా మరో ప్రధానమైన సిగ్మెంట్ కొత్తగూడెం. ఇక్కడ వైఎస్ఆర్‌సిపి నుంచి మాజీ మంత్రి (ప్రస్తుత శాసనసభ్యులు) వనమా.వెంకటేశ్వరరావు నిలబడ్డారు. ప్రత్యర్ధిగా టిఆర్ఎస్ సింబల్‌మీద జలగం.వెంకటరావు పోటీ చేయగా, ఈయనకు 50688 ఓట్లు (30.67శాతం) పోలవగా, వనమాకి 34167 ఓట్లు (20.67శాతం) రావడం మూలంగా జలగం విజయం సాధించారు. ఐతే తెలుగుదేశం, సిపిఐ, అలానే తిరుగుబాటు అబ్యర్థి ఎడవల్లి కృష్ణ లకు కూడా వరుసగా 28వేల363ఓట్లు, 22వేల 989 ఓట్లు, 20వేల994 ఓట్లు దక్కడంతో, ఇక్కడ వైఎస్ఆర్‌సిపి కి చెక్ పడింది. ఈ ప్రతికూలతలు లేకపోతే ఇక్కడా నల్లేరుమీద నడక అయ్యేదేమో అనే విశ్లేషణలు ఆనాడే వ్యక్తమయ్యాయి. ఇలా చెప్పుకుంటూ పోతే తత్తిమా నియోజకవర్గాల్లో కూడా ఈ పార్టీ తన ప్రభావాన్ని చూపించిన విషయం తెలిసిందే. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే, 2014 ఎన్నికల నాటికి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవించి లేరు. జగన్‌మోహన్‌రెడ్డి లేదా షర్మిల ల ప్రచారాలు మాత్రమే జిల్లాలో ఇంత ప్రభావాన్ని చూపించలేదనే అభిప్రాయాలున్నాయి. రాగాబోగా ఏమంటే ఇదంతా పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెక్కల కష్టం మీదనే సాధ్యమైందని అంటుంటారు. ఈ ధైర్యంతోనే ఓ రాజకీయ పార్టీ తరఫున కాకుండా అబ్యర్థులంతా గతంలో మాదిరి ఇండిపెండెంట్లుగానే ముందుకు సాగుతారనే వార్తలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఎన్నికలయ్యాక అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకుందాంలే అనే ఆలోచనతోనే ఈ శిబిరం వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తున్నది. ఏం జరుగుతుందో చూద్దాం.

నేడు ఖమ్మం జిల్లాలో ప్రవేశించనున్న

# రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర

- బర్లగూడెం లచ్చతండాలో రాత్రికి బస - 10న ఉదయం నుంచి కామేపల్లిలో కొనసాగనున్న యాత్ర

- సాయంత్రం కొత్తలింగాల క్రాసురోడ్డులో సభలో ప్రసంగించనున్న టీపీసీసీ ఛీఫ్ - ఏర్పాట్లను పూర్తి చేసిన మండల కాంగ్రెస్

కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
టీపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం సాయంత్రం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో ప్రవేశించనుంది. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ నుంచి ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలంలో ప్రవేశించనుంది. రాత్రికి బర్లగూడెం పంచాయతీ శివారు లచ్చతండాలో రేవంత్‌రెడ్డి బస చేయనున్నారు. నాడు దివంగత సిఎం వైఎస్ఆర్ పాదయాత్ర సమయంలో బస చేసిన ప్రాంతంలోనే రేవంత్‌రెడ్డి కూడా బస చేయనున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కొన సాగనున్న రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర రూట్ మ్యాప్ వివరాలను



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం వెల్లడించారు. ఈనెల 10న ఉదయం 9గంటల నుంచి లచ్చతండా, బర్లగూడెం, పొన్నెకల్, భోజనం విరామం. అనంతరం బండిపాడు ఎక్స్ రోడ్, సాయంత్రం గోవింద్రాల, పాతలింగాల, కొత్త లింగాల (కార్నర్ మీటింగ్), నైట్ హాల్ట్ ఇల్లందు రాజీవ్‌నగర్, 11న ఇల్లందు ఉదయం రాజీవ్‌నగర్‌లో యాత్ర నిర్వహిస్తారని తెలిపారు. ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో, రైతులతో ముఖాముఖి, సాయంత్రం రాజీవ్‌నగర్ సడ్ బిడ్ బస్తీ, డీఎస్‌పీ క్వార్టర్స్, గోవింద్ సెంటర్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జగదాంబసెంటర్ (కార్నర్ మీటింగ్), జెకె కాలనీ, కరెంట్ ఆఫీస్ వరకు యాత్ర సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని గోపాల్‌రెడ్డి కోరారు.

## ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో సోమశేఖరశర్మ

### ఎస్ఎస్‌సి ఇంటర్నల్ మార్కుల పర్యవేక్షణ

కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ, తరగతి విద్యార్థులను ప్రశ్నించి వారి నుంచి సమాధానా లను రాబట్టారు. తద్వారా సామర్థ్యాలను పరిశీలించారు. ఎస్ఎస్‌సి ఇంటర్నల్ మార్కులను పర్యవేక్షించారు. అనంతరం డిఇవో మాట్లాడుతూ





10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కోరారు. ఉత్తమ ఫలితాల సాధనకు ఇటు విద్యార్థులు... అటు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఎం.ఉమా శంకర్, ఎఫ్ఏ మార్కుల పరిశీలన టీం సభ్యులు జెట్టి రాంబాబు, ఏ.కామేశ్వరరావు, జి.శ్రీకాంత్, ఎం.నాగయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి.హనుమంతు, కృష్ణనాయక్, సీతారాంరెడ్డి, శంకరయ్య, విజయశ్రీ, రమణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు. కాగా మరో టీం గోవింద్రాల, పొన్నెకల్ పాఠశాలలను సందర్శించి ఎఫ్ఏ మార్కులను పరిశీలించారు.

# రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతకుంట విజయ రమణారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. యాత్ర విజయవంతం కోరుతూ కామేపల్లి మండలం పాత లింగాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు ప్రసంగించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర దోర్నకల్ నియోజకవర్గంలో పూర్తి చేసుకుని కామేపల్లి మండల శివారు బర్లగూడెం పంచాయితీ లచ్చతండా నుండి ఈ నెల 10న ఉదయం 9గంటలకు పాదయాత్ర ప్రారంభమై బర్లగూడెం, పొన్నెకల్లు, బండిపాడు, గోవింద్రాల బంజర, గోవింద్రాల, పాతలింగాల, కొత్తలింగాల క్రాస్ రోడ్డులో సాయంత్రం 6గంటలకు కార్నర్




మీటింగ్ జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అన్ని మండలాల అన్ని నియోజకవర్గాల నుండి అత్యధికంగా కార్యకర్తలు, రైతులు, రైతు కూలీలు మహిళలు, అన్ని వర్గాల వారు పార్టీలకతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక లారీ ఢీ కొని వ్యక్తి మృతి

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):
భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పినపాక పట్టీనగర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా వస్తున్న ఇసుక లారీ ఢీ కొట్టిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి పిల్లల రజింత్ (28) అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయమై








మృతుడు మండలంలోని పాల్వంచ మండలంలోని బంజరగొండ గ్రామం వాస్తవ్యుడని, పాల్వంచ నుండి బూర్గంపహాడ్ వస్తున్న క్రమంలో బూర్గంపహాడ్ నుండి పాల్వంచ వైపు అతివేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టిందని తెలిపారు. లారీ అప్పటికే అతివేగంతో ఒ s డీసీఎంను ఢీ కొన్నదని పేర్కొనడం విశేషం. మృతుడికి భార్య సరిత, ఒక కుమారుడు ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నేరాలు-దారుణాలు

## ఆత్మహత్య చేసుకుంటానని సెల్‌టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్

నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
నేలకొండపల్లి గ్రామంలో బుధవారం ఒక యువకుడు సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని కొంత సేపు హల్‌చల్ చేసాడు. బోదులబండ గ్రామంకు చెందిన కారుమంచి రామకృష్ణ అనే యువకుడు భార్య కాపురంకు రావటం లేదని మనస్థాపంకు గురై ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ నేలకొండపల్లి గ్రామం లోని టిటిడి కళ్యాణ మండపం వద్ద గల సెల్‌టవర్ ఎక్కి కొంత సేపు హల్‌చల్ చేసాడు. ఈ విషయం



తెలుసుకున్న రామకృష్ణ బంధువులు, గ్రామస్తులు సెల్‌టవర్ వద్దకు వచ్చి నచ్చచెప్పడంతో కారుమంచి రామకృష్ణ ఆత్మహత్యయత్నంను విరమించుకుని సెల్‌టవర్ దిగి రావడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి



కామేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):
ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలలో పండిట్, పీఈటీలకు కూడా పదోన్నతులు ఇవ్వాలని కామేపల్లి మండల పీఆర్టీయు అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రాములు డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు ప్రసంగించారు. కోర్టులో ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పండిట్, పీఈటీల పదోన్నతులకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించి వారికి కూడా వెంటనే పదోన్నతులు ఇవ్వాలని కోరారు. అదే విధంగా 317జీవో వలన ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఎస్జీలను కూడా స్పౌజ్ కేటగిరి కింద వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీ చేపట్టాలని కోరారు. అదే విధంగా బదిలీలపై ఉన్న అనుమానాలను తొలగించి, అక్రమ బదిలీలను అరికట్టి, షెడ్యూల్‌ను మరోసారి పొడిగించకుండా త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పోట్ల నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.నాగిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, టి.వెంకన్న, కె.వెంకటరమణ, మాలిక, వాణి, సునీత, లలితకుమారి, పుష్పలత, జయ, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్‌లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పాయం



పినపాక, (ప్రభాతవార్త):
మండల వ్యాప్తంగా ఉన్న యువజన క్రీడాకారులకు పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం వాలీబాల్‌లను పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో జీఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌లను అందజేశామన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుముల రవీందర్‌రెడ్డి, పేరంవెంకటేశ్వర్లు, కొమరంరాములు, కొమరం అర్జున్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## రేపు స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి నవదశ కళ్యాణం

అశ్వాపురం,ఫిబ్రవరి08,ప్రభాతవార్త.



మండలపరిధిలోని నెల్లిపాకబంజరలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి నవదశ కళ్యాణం శుక్రవారం ఉదయం 10.33గంటలకు అంగరంగ వైభవంగా జరిపేందుకు ఆలయ నిర్వహణ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళ్యాణానికి మూడురోజుల ముందునుండే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి పరాంకుశం కృష్ణమాచార్యులు తెలిపారు.బుధవారం ఉదయం 9.30 గంటలకు స్వామి వారికి అభిషేకం,పెళ్లికొడుకును చేయుట,దంపతి తాంబూలం కార్యక్రమాలు చేపట్టారు,గురువారం ఉదయం 10.45 గంటలకు స్వామివారికి పొంగల్లు నివేదన(భక్తులు గుడివద్ద స్వయంగా వండి స్వామివారికి నివేదన చేయాలి)సాయంత్రం 6.05గంటలకు విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనం,కంకణ పూజాధారణ, అఖండ దీపారాధన, మేధినిపూజ, అంకురారోపణ, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపీఠ ప్రతిష్ఠ,గరుడ ప్రసాదం(సంతానంలేని వారికి గరుడముద్దలు) ధ్వజారోహణ,మంగళ నీరాజనాలు, ప్రసాద వితరణ,10న శుక్రవారం ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, బాలభోగము,సర్వసుత్యర్థం పారమాత్మిక హోమం,పూర్ణాహుతి,తలంబ్రాలు కలుపుట, ఎదుర్కోలు ఉత్సవం, 10.30గంటలకు అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుపబడును.మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం, సాయంత్రం గరుడపూజ, ధ్వజారోహణం, గరుడముద్దలు, శయనాదివాసం (పవళింపుసేవ,తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును. భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందగలరని ఆలయపూజారి, నిర్వహణ కమిటి సభ్యులు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**-సామాజిక కార్యకర్త కర్నె రవి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:

మున్సి పాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, జీవో నెం.60 ప్రకారం అమలు చేయాలని సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. ఆయన బుధవారం మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మున్సి పాలిటీలో కార్మికులకు జీతాలు ఇవ్వకపో వడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికే మణు గూరు మున్సి పాలిటీలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపిం చారు. కమీషన్ల కోసం కొత్త వాహనాలు, సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్, చెత్త డబ్బాలు, సిమెంటు బల్లలు కొనుగోళ్లు చేశారని అన్నారు. అనేక అవకతవకలు మున్సి పాలిటీలో జరుగుతున్నాయని, ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



# రక్షణ చర్యలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డీఎంఎస్(మైనింగ్) నోముల సంజీవ్‌కుమార్**



మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:

పని ప్రదేశాల్లో నిరంతరం రక్షణ చర్యలపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని డీఎంఎస్(మైనింగ్) నోముల సంజీవ్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత ఆయన ఓసీ గనులు సందర్శించి బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, రక్షణ చర్యలు పరిశీలించారు. అనంతరం పీకే ఓసీ ఆఫీసు నందు ఏరియా అధికారులతో సమావేశం నిర్వహించారు. కంపెనీ వ్యాప్తంగా ఎస్‌వోపీ క్రియాత్మకంగా అమలు చేసి ప్రమాదాలు తగ్గించిన పరిస్థితిని ఆయన గుర్తు చేస్తూ అదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. పని ప్రదేశాల్లో భారీ యంత్రాల మధ్య పని చేసే కార్మికులు ప్రమాదాల భారీన పడకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓబీ కాంట్రాక్టర్లు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రక్షణ సూత్రాలు విధిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జి జీఎం జీ.నాగేశ్వరరావు, పీకే ఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఆయా విభాగాల అధికారులు నర్సి రెడ్డి, వెంకటరమణ, వీరభద్రుడు, రాముడు, లింగబాబు, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సీఎంపీఎఫ్, పీఎల్ఆర్ వెంటనే చెల్లించాలి

**-హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:

సింగరేణి సంస్థ యాజమాన్యం రిటైర్డ్ కార్మికులకు ఈ నెల 6న బ్యాంకులో జమ చేస్తామన్న సీఎంపీఎఫ్, పీఎల్ఆర్ నగదు వెంటనే చెల్లించాలని హెచ్ఎంఎస్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొడిపలి శ్రీలత అన్నారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సుమారు 1000 మంది రిటైర్డ్ కార్మికులకు సీఎంపీఎఫ్, పీఎల్ఆర్ నగదును



ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా బ్యాంకు జమ చేయలేదని అన్నారు. తక్షణమే బ్యాంకు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. బ్రాంచి కమిటీ సభ్యులు కుమార స్వామి, అజార్‌ఖాన్, విజయ్‌కుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై అధికారులు చొరవ చూపాలి

**-ఐఎఫ్‌టీయూ, సిఐటీయూ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:

మణుగూరు మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారానికి మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూధన్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనులు అన్నారు. బుధవారం వారు మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్సీలో పెరిగిన వేతనం అమలు చేయాలన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే తక్కువ వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవో నెం.60 ప్రకారం పెరిగిన వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, రాజేందర్, వెంకన్న, లక్ష్మీనారాయణ, దుర్గయ్య, నర్సింహారావు, నాగేశ్వరరావు, పద్మ, రమాదేవి, చంద్రయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం

**- బీఎస్‌పీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు ఇర్ప రవి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:

నిరుపేదలకు అందజేసే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుందని బీఎస్‌పీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు ఇర్ప రవి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పరిశీలించడం జరిగిందని, అన్ని ఇళ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన పేదలకు అందజేయాలన్నారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బీఎస్‌పీ నాయకులు పాక వెంకటేశ్వర్లు, నల్లగట్ల రఘు, పీకా మల్లి ఖార్జునరావు, ఇసంపల్లి శివ, కొమురం సైదులు, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష్మీనారాయణ 12వ వర్ధంతి



***బోనకల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :***

ఉమ్మినేని లక్ష్మీనారాయణ ఉమ్మినేని వెంకట్రావు జ్ఞాపకార్ధం సందర్భంగా పేద ప్రజలకు నిత్యావసర సరుకులు రైస్ బ్యాగ్ బట్టలను పంపిణీ చేసిన ఉమ్మనేని సేవా పౌండేషన్ ఫౌండర్, సామాజిక సేవకురాలు దామా స్వరూప, వారి కుటుంబ సభ్యులు సీపీఎం సీనియర్ నాయకులు ఉమ్మినేని లక్ష్మీనారాయణ 12వ వర్ధంతి సీపీఎం గోవిందపురం ఎల్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మినేని లక్ష్మీనారాయణ, గోవిందాపురం గ్రామంలో నిరంతరం పార్టీ అభివృద్ధికి పేద ప్రజల సమస్యలపై నిరంతరంగా పనిచేశారని అన్నారు. లక్ష్మీనారాయణ సమస్య ఎక్కడంటే అదితన బాధ్యతగా తీసుకొని అది పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేసి వారిని గోవిందాపురం గ్రామంలో పార్టీ ఎదగుదలకు పాటుపడ్డారని అన్నారు. లక్ష్మీనారాయణ రైతు సంఘంలో రైతాంగ సమస్యలపై నిరంతరం పనిచేశారన్నారు. అంతే కాకుండా గ్రామంలో పార్టీ కార్యదర్శిగా 10సంవత్సరాల పాటు సుధీర్ఘంగా పనిచేసే పార్టీ ఎదుగుదలకు కృషి చేశ్శూరన్నారు. అతను అనారోగ్యంతో చనిపోవడం పార్టీకి తీరని లోటని ప్రజల గుండెల్లో ఎప్పుడూ మెదులుతూ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కళ్యాణపు బుచ్చయ్య, సొసైటీ అద్యక్షులు మాదినేని వీరభద్రరావు, పార్టీ గ్రామ కన్వీనర్ ఏదూనూతల లక్ష్మణరావు, పార్టీ శాఖ కార్యదర్శి బండి చంద్రరావు, పొన్నం రాంబాబు, నల్లమోతు వాణి, పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, కోట కాటయ్య, పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులు ఉమ్మినేని లక్ష్మీనారాయణ సతీమణి ఉమ్మినేని జానకిరామయ్య, బసవమ్మ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోవిందపురం ఎల్ గ్రామంలో పేద ప్రజలకు బియ్యం, బట్టలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఉమ్మినేని లక్ష్మీనారాయణచ, జ్ఞాపకార్ధం సందర్భంగా బండారుపల్లి విమలమ్మ, గోపయ్య వారి కుటుంబం అత్యంత దుర్భరమైన కళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఉమ్మనేని లక్ష్మీనారాయణ, వారి కుమారుడు ఉమ్మనేని వెంకట్రావుల జ్ఞాపకార్దంగా ఏర్పాటు చేసిన ఉమ్మనేని సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టలు, నిత్యావసర సరుకులు, బియ్యం వారికి అంజదేశారు. కన్నెపోగు బాబు 2కాళ్ళు లేక వికలాంగులుగా ఉంటున్న వ్యక్తికి, వారి తల్లి అయిన కన్నెపోగు ఎంకమ్మకు బట్టలు, నిత్యావసర వస్తువులు అంజదేశారు. అనంతరం ఎస్కె మౌలాలి అలియాస్ వెంకయ్యకు అతను వెన్నుపూస దెబ్బతినడం వల్ల రెండు కాళ్ళు పినిచేయకపోవడంతో వారి వారి కుటుంబం ఆర్ధికంగా చాలా ఇబ్బందులకు గురౌతున్న సమయంలో ఉమ్మినేని లక్ష్మీనారాయణ, వెంకట్రావుల ఫౌండేషన్ వారు వారి కుటుంబ సభ్యులు స్వరూప వారి ఇంటి వద్దకు వెళ్ళి రైస్ బ్యాగ్‌ను అందించి వారికి భవిష్యత్తులో హాస్పటల్‌కి అయ్యే కొంత ఖర్చులను కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సీపీఎం పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి



***మునగాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త***

వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు ఉపాధి పనులు కల్పించి రోజుకు రూ. 600 కూలీ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆకుపాముల, నరసింహాపురం గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా ఆయన వ్యవసాయ కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ పనుల పూర్తి కావడంతో కూలీలందరూ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వలన కూలీలు ఆంధ్రా ప్రాంతానికి వలసబాట పట్టారని ఆయన విమర్శించారు. చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ సర్కార్ ఉపాధికి ఉరివేసే విధంగా తన విధానాన్ని కొనసాగిస్తుందని, అందుకే బడ్జెట్‌లో నిధులు తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, తోకల లక్ష్మయ్య, గుండు కరుణాకర్, వెంకటమ్మ, కేశగాని జానమ్మ, వెంకటమ్మ, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

***కోదాడ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త***

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవ ఈహెచ్ఎస్ అమలుకు ఉద్యోగ, ఉపాధ్యాయులతో ప్రత్యేక కమిటీ వేసి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేసా_మని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా నిర్వహించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను నింపాలని, పండిట్, పీఈటి పోస్టులను ఉన్నతీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానం



వైపు మళ్లిన రాష్ట్రాల పట్ల కేంద్రం వైఖరి వివక్షపూరితంగా ఉండడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు, ఎస్టీయు రాష్ట్ర మహిళా కోకన్వీనర్ ఎం. వెంకటరమణ, జిల్లా ఆర్ధిక కార్యదర్శి రూప్లానాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండు ఆదినారాయణ, కందుల కిరీటం, జిల్లా కార్యదర్శి భిక్షం, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, లోకేష్, యలగొండ శ్రీనివాస్, సాదె సురేష్, జి. సుదర్శన్, యల్లయ్య, ఉపేందర్, సురేష్ పాల్గొన్నారు.

## వన నర్సరీని పరిశీలించిన జడ్పీ సీఈవో

***మునగాల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త***

మండల కేంద్రంలోని వన నర్సరీని, చెరువు కట్ట శివాలయం వద్ద నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను బుధవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి. సురేష్ పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ క్రీడా ప్రాంగణాల కోసం భూమిని గుర్తి_ంచాలన్నారు. స్థానిక అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. పారిశుద్యం, తాగు నీటి నిర్వహణ, చెత్త సేకరణ, ఇంటి



పన్నుల వసూళ్ల గురించి సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలకా బిందు నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కృష్ణ, ఎంపీవో భూపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తా

***అనంతగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త***

మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో నూతనంగా నిర్మిసు_న్న శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం ఆమె నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ముందుగా ఆలయ నిర్మాణ ప్రదేశంలో పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకారమందిస్తానన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.






## బాల బాలికల మిళిత విద్యా కేంద్ర ప్రదర్శన



***చింతకాని, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :***

రాష్ట్ర సమగ్ర శిక్ష అబియాన్ సహాయ సహకారంతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రత్యేక అవసరాల దివ్యాంగ బాలబాలికల మిలీత విద్య భవిత కేంద్రంను జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా బుధవారం సందర్శించారు. ఈ భవిత కేంద్రం ద్వారా దివ్యాంగ చిన్నారులకు లభించే సౌకర్యాల గురించి వారంలో ఒకరోజు జరిగే పీజీయోథోరపీ క్యాంపు గురించి పిల్లలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలసుకున్నారు. దివ్యాంగ బాలబాలికలకు ప్రభుత్వం ద్వారా తన వంతు సహాయ సహాకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తీవ్ర, అతి తీవ్ర శారీకర వైకల్యం, పాక్షికపక్షవాతం (సెరిబ్రల్ పాల్సీ)తో బాధపడుతున్న 28మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ గురిజాల హన్మంతరావు, గ్రామ సర్పంచ్ ఝాన్సీరాణి, మండల విద్యాశాక అధికారి మోదు శాంసన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్యకుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, లచ్చగూడెం పంచాయితీ సెక్రటరీ కె శ్రీరామ్, పీజీయోథెరపి వైద్యురాలు డా॥7 జి వసంత, భవిత కేంద్రం నిర్వాహకులు కవికొండల శ్రీనివాస్, కృష్ణారావు, పి భూక్యా దసిలి, కేర్‌గివింగ్ వాలంటీర్ ఏ లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సృహ కోల్పోయి ఉన్న వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

***చింతకాని, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :***



సృహ కోల్పోయి ఉన్న వ్యక్తినీ 108సిబ్బంది కాపాడిన సంఘటన మండల పరిధిలో నాగులవంచ నుండి చింతకాని వెళ్ళే దారిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గరలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం 110 రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి వద్ద ఓ వ్యక్తి (40) సృహ కోల్పోయి దిగుడు ప్రాంతంలో పడిపోయి ఉన్నారని ఆ సంగతి గమనించిన రైల్వే ఉద్యోగి రోజువారీ కూలీలు వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడని గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది కోట భానుసహాన్, ఏంఏం చక్రవర్తి బాధితునికి బ్లడ్ ప్రెజర్, షుగర్ పెరిగినట్లు నిర్ధారణ చేసుకుని ప్రథమచికిత్స అందించి ఖమ్మం ప్రభుత్వాసుపత్రి తరలించారు. బాధితుని వివరాలు తెలియలేదు.




# ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7(I) ప్రకారం నెల రోజుల్లో అందించాలి

**- రాష్ట్ర సమాచారహక్కు చట్టం కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):* సమాచారహక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లో అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందని రాష్ట్ర సమాచారహక్కు చట్టం కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో సమాచారహక్కు చట్టంపై వచ్చిన 25 ఫిర్యాదులపై పౌర సమాచార అధికారులతో విచారణ నిర్వహించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యం ం ( తా ం గ ం లో జవాబుదారితనంతో ప్రజలు కోరిన సమాచారిన్న సకాలంలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా ప్రజలు నేరుగా కమిషన్‌కు సంప్రదిస్తున్నారని అన్నారు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల కాల వ్యవధిలో సమాచారం రాకపోతే ధరఖాస్తు దారులు మొదటి అప్పిలేట్ అథారిటీకి ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఈ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మొదటి అప్పిలేట్ అథారిటీ




విచారణ చేపట్టి సమాచారం ఇప్పించడంతో పాటు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అప్పిలేట్ అథారిటీ సమస్య పరిష్కారానికి చరణయలు చేపట్టని పక్షంలో సెక్షన్ 19(3) ప్రకారం కమిషన్‌కు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏదైనా సమాచారం కోసం ప్రజలు నేరుగా తనకు ఫోన్ నంబర్ 9908817986కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వంచే ప్రత్యేకంగా కానీ, పరోక్షంగా కానీ లబ్దిపొందుతున్న సంస్థలు స్వచ్ఛంగా పౌరులు అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అన్నారు.

## సాయి మాతృమూర్తిని పరామర్శించిన నాగసీతారాములు

*ములకలపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :*



మండల కేంద్రమైన ములకలపల్లిలోని గుంటూరు సాయి మాతృమూర్తి ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న యాదవ సంఘం జిల్లా నాయకులు నాగ సీతారాములు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి సాయి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సంఘ నాయకులు కొప్పుల రాంబాబు, మాదిబోయిన సత్యనారాయణ, ముత్యాలరావు, గ్రామస్థులు పామర్తి కృష్ణ ఉన్నారు.

## రేగులగుంటలో పంటల నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి


*ములకలపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :*



మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ రేగులగుంటలో జిల్లా వ్యవసాయాధికారి కె.అభిమన్యుడు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్‌వోఎఫ్ఆర్ పొలంలో జరుగుతున్న పంటల నమోదును ఆయన పరిశీలించారు. అదేవిధంగా రైతు అడపా నాగేశ్వరరావు సాగుచేసిన పుచ్చ పంటను పరిశీలించి పంటలపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సాయి నారాయణ, ఏవో కరుణామయి, ఏఈవో రమేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఐ కమిషనర్‌కు ఘన సన్మానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):* స్థానిక తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో బుధవారం సమాచారహక్కు చట్టం గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆర్‌టీఐ కమిషనర్ డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ పాల్గొని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం గొప్పతనాన్ని అది ఏవిధంగా సామాన్య మానవుడికి ఉపయోగపడుతుందనే విషయాన్ని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు అన్ని రంగాల్లో ఏ విధంగా ముందుకెళ్లాలో ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆర్‌టీఐ కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పాముకాటుతో మృతి చెందిన రైతు కుటుంబానికి చెక్కు అందజేత

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):*



మండలంలోని సీతారాంపు రం పంచాయతీకి చెందిన గుగులోత్ నాణ్య (53) 2021 జూలై నెలలో తన పొలంలో నీరు పట్టేందుకు వెళ్తుండగా పాము కాటుకు గురయ్యాడు. ఆ రైతును కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రాంతానికి మెరుగైన చికిత్స కోసం తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందాడు. నాణ్యకు గణేష్‌బస్తీలోని ఎస్‌బీఐ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ఉండటంతో రూ.వెయ్యి ఇన్సూరెన్స నగదును చెల్లించాడు. ఈ క్రమంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని మృతుడి కుటుంబానికి రూ.20 లక్షలు బీమా చెక్కును సిద్ధం చేయగా మృతుడి కుమారుడు జానకీరాంకు అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్‌బస్తీ మేనేజర్ బాలకృష్ణ, జనరల్ ఇన్సూరెన్స్ బీడీఎం రవి, ఏఎం కిరణ్‌రెడినడ, జీఎం మహేశ్వర్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## 28వ తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):* కమిషనర్ పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ ఆదేశాల మేరకు చౌక దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం ఈ నెల రేషన్ కార్డుదారులకు ఇచ్చే ఉచిత బియ్యంను 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలోని 2,75,362 ఆహార భద్రత కార్డుదారులకు ప్రతీ యూనిట్‌కు 5 కేజీల చొప్పున, 18,661 అంత్యోదయ కార్డు దారులకు కార్డుకు 35 కేజీల చొప్పున, అదే విధంగా మూడు అన్నపూర్ణ కార్డుదారులకు కార్డుకు 10 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు కేటాయించిన ఉచిత బియ్యంను నిర్ణీత సమయంలో పొందాలని తెలిపారు.

## 317 జీవో ద్వారా వచ్చిన టీచర్లు బదిలీకి ధరఖాస్తులు చేసుకోవాలి: డీఈవో

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):* గౌరవ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు 317 జీవో ద్వారా ఇతర జిల్లాల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన ఉపాధ్యాయులు కూడా బదిలీకి ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఆసక్తి ఉన్న వారు ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ తెలిపారు. 14వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించాలని, వాటి హార్డ్ కాపీలను ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత హెచ్ఎంలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్ హెచ్ఎంలచే వెరిఫై చేయించుకొని తమ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## వేసవిలో కూరగాయల సాగు అనుకూలం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - (ప్రభాతవార్త):*



వేసవిలో కూరగాయల సాగు అనుకూలమని, రైతులు కూరగాయల సాగు చేపట్టాలని జిల్లా ఉద్యాన అధికారి మరియన్న అన్నారు. బుధవారం జూలూరుపాడు మండలంలోని కూరగాయల సాగు చేపట్టిన రాధమ్మ పొలాన్నిఆయన పరిశీలించారు.వేసవిలో కూరగాయల సాగు వల్ల ఎకరానికి రూ.50 వేల వరకు ఆదాయం వస్తుందని, రైతులు ప్రస్తుతం కీర, దోస, బుడం, వంగ, ఆకుకూరలు, పుదీనా, కొత్తిమీర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ తదితర కూరగాయల సాగు చేసేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని అన్నారు. రైతులు పైన పేర్కొనబడిన కూరగాయలు సాగు చేయాలని కోరారు. ఆయిల్‌పామ్‌లో అంతరపంటలు సాగుకు ఎకరానికి రూ.4200 రాయితీ ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ సమయం ప్రకారం ఇవ్వాలి

**-విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తాళం వేసి...**

**రోడ్డెక్కి రైతుల రాస్తారోకో**

*ములకలపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :* ఆరుగాలం కష్టించి పండించిన పంటలు కరెంటు సరఫరా సక్రమంగా ఇవ్వకపోవడంతో ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, విద్యుత్‌ను వ్యవసాయానికి సమయానుకూలంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జగన్నాధపురం ఉమ్మడి పంచాయితీలలోని రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తాళం వేసి సబ్‌స్టేషన్ ఎదుట పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారిపై బుధవారం రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా రైతులు షేక్ జబ్బార్, తన్నీరు పుల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల వ్యవసాయ సాగుకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటుందే తప్ప ఆచరణలో మాత్రం సాధ్యం కావడంలేదని, ఎప్పుడు కరెంటు



వస్తుందో...ఎప్పుడు పోతుందో కూడా అర్థంకావడంలేదని, గంట, రెండు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. దీనివల్ల రైతులు వేసిన పంటలు నష్టపోక తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి సమయం ప్రకారం విద్యుత్ అధికారులు సరఫరా ఇవ్వాలని, లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గంటల పాటు రాస్తారోకో కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ఇన్‌చార్జ్ లైన్ ఇన్స్‌పెక్టర్ జగ్గయ్య అక్కడకు చేరుకుని చరవాణీ ద్వారా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఉన్నత అధికారుల సూచనల మేరకు సోమవారం నుంచి ఏ సమయంలో వ్యవసాయ కరెంటు వస్తుందో ముందుగానే సమాచారం రైతులకు అందిస్తామని తెలపడంతో రాస్తారోకోను రైతులు విరమించారు. ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన రైతులు నరుకుళ్ల రంగారావు, కనకం వెంకటేశ్వర్లు, ప్రగఢ సత్తిబాబు, జలగం రవి, సున్నా సుమన్, చేకూరి సతీష్, రాములు, పిడియాల బుజ్జి, సోయం బోడప్పు, పొట్ట సాంబయ్య, చెరుకు సంజీవరెడ్డి, గాదెగోని సతీష్, ముత్తిన వెంకన్న, జలగం శ్రీను,సున్నం బుచ్చిబాబు, కల్లూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో హాత్ సే హాత్ జోడో యాత్ర



పాల్వంచ, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలోని వెంగళరావు కాలనీలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హాత్ సే హాత్ జోడో యాత్రను గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 3500 కిలో మీటర్ల భారత్ జోడోయాత్రను నిర్వహించారని, ఆ ముగింపునకు కొనసాగింపుగా కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన అభివృద్ధిని వివరిసూనత ప్రతీ గడపకు హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించామన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌లు ఇద్దరు కలిసి దేశ ప్రజలను, దేశ అభివృద్ధిని నాశనం చేస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు లక్షల కోట్లుగా చూపెట్టి ప్రజలు మాత్రం మొండిచేయి చూపెడుతున్నారని, రైతు, విద్య, వైద్య, నిరుద్యోగ సంక్షేమ బడ్జెట్‌గా చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరి ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయకుండా ప్రజలను వంచిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, మనోహర్, వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, వానాపాకుల రాంబాబు, కొండం వెంకన్న గౌడ్, రామునాయక్‌లు పాల్గొన్నారు.




## శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. కొత్తగూడెం సబ్ డివిజినల్ పోలీసు అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రెహమాన్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువ కప్పి సత్కరించారు. అసాంఘిక శక్తులు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో పోలీసు శాఖకు పూర్తిగా సహకరిస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అనుగుణంగా వ్యవహరిస్తూ ప్రజలు ప్రశాంతంగా తమ జీవనాన్ని గడిపే విధంగా ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్నా సీపీఐ స్వాగతిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బందెల నర్సయ్య, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, నయీం ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## బాబూక్యాంప్ పంచాయతీలో క్రీడాప్రాంగణానికి నిర్మాణానికి శంకుస్థాపన

చుంచుపల్లి, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



జిల్లాలోని బాబూక్యాంప్ పంచాయతీలో సర్పంచ్ గుగులోత్ బాబురావు ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణానికి కేటాయించిన స్థలంలో ఎంపీపీ బాదావత్ శాంతి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఆర్ఐ మంగ్యా, ఎంపీవో సత్యనారాయణ, వార్డుమెంబర్ శ్రీను, సుబ్బారావు, సెక్రటరీ విజయ్, టీఏలు నాగరాజు, అనీల్, కనుకుంట్ల రవి, గోనె గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాజుకు నివాళులర్పించిన జీఎం పర్సనల్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఏబీఎన్ రాజు మృతికి సింగరేణి జీఎం పర్సనల్ ఆనందరావు నివాళులర్పించారు. జర్నలిస్టు సోదరులు యూనియన్‌లకు అతీతంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏబీఎన్ రాజు మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, పీఆర్ శాఖ సాయికృష్ణలు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాజుకు సీపీఐ నేతల ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాళ్లూరు యతిరాజ్‌కుమార్ అలియాస్ ఏబీఎన్ రాజుకు సీపీఐ నేతలు నివాళులర్పించారు. జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్కు వదనద రాజు జ్ఞాపకార్థం బుధవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జర్నలిస్టు సంఘం నాయకుడిగా, జర్నలిస్టుగా తోటి జర్నలిస్టులకు, యాజమాన్యానికి నిస్వార్థంగా సేవలందించాడని, సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులను ఏకం చేసి పోరాటాల వైపు నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీంఖురేషి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణచారీలు ఉన్నారు.

## నేటి తరానికి ఆదర్శం మంచికంటి రాంకిషన్‌రావు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



నేటి తరానికి ఆదర్శం మంచికంటి రాంకిషన్‌రావు అని సీపీఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య అన్నారు. స్థానిక మంచికంటి భవన్‌లో రాంకిషన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన జీవిత పర్యంతం ప్రజా జీవితాన్ని గడిపారని, తెలంగాణ సాయుధ పోరాటంలో గెరిల్లా దళానికి నాయకత్వం వహించి ఆయుధాలు సమీకరణ చేసి దళానికి అందించారని అన్నారు. సుధీర్ఘకాలం పాటు జైలు జీవితం గడిపారని, వరంగల్ జైలులో ఉన్నన్ని రోజులు కాళ్లు చేతులకు సంకెళ్లు వేసి చీకటి గదిలో బందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, అన్నవరం సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, యూ.నాగేశ్వరరావు, వీరభద్రం, వీరన్న సందకూరి లక్ష్మీ, రాంచరణ్, సతీష్‌లు పాల్గొన్నారు.

## మెరుగైన వేతన ఒప్పందం, బొగ్గు గనుల రక్షణ బీఎంఎస్‌తోనే సాధ్యం

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:

మెరుగైన వేతన ఒప్పందం, బొగ్గు గనుల రక్షణ బీఎంఎస్‌తోనే సాధ్యమని వేజ్‌బోర్డు సభ్యులు మాధవనాయక్ వెల్లడించారు. మణుగూరు ఏరియా ప్రకాష్‌ఖని ఓసీ4లో గేట్ మీటింగ్ నిర్వహించారు. భూక్యా కిషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేస్తుందని, బొగ్గుగనుల వేలంపాటలో పాల్గొనకుండా ద్వంద వైఖరి అవలంభిస్తుందని, ఒరిస్సా రాష్ట్రంలోని బొగ్గు గనుల కోసం వేలంపాటలో పాల్గొంటూ సింగరేణి సంస్థను వేలం పాటలో పాల్గొనకుండా ఒత్తిడి తీసుకొచ్చి కోయగూడెం ఓసీని లిక్కర్ స్కాంలో ఉన్న వాళ్లకు కేటాయించే విధంగా పనిచేశారని అన్నారు. తాడిచర్ల బొగ్గుగనిని ప్రైవేట్‌పరం స్వరాష్ట్రంలోనే జరిగిందని అన్నారు. జేబీసీసీఐలో 11వ తేవన ఒప్పందంలో కార్మికులకు 19 శాత ఎంజీబీ సాధించడంలో బీఎంఎస్ కీలకపాత్ర పోషిస్తూ కొత్తకాపు లక్ష్మారెడ్డి సంకల్ప బలంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమనేని రవీందర్ రావు, భూక్యా కిషన్, పాల్వాయి నరేష్, వీరభద్రం, ప్రవీణ్ కుమార్, క్రాంతి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన రజాక్

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



రామవరం వాస్తవ్యులు దొంతుల వారి బస్తీ నివాసం మాదాసు రాము తల్లి మాదాసు సత్తెమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అక్కడికి చేరుకొని ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. మృతురాలి అల్లుడు బొమ్మకంటి శ్రీనివాసరావు పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అదే విధంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఏబీఎన్ రాజు సంస్మరణ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే గౌస్, శనిగరపు కుమార్, మల్లారపు కొమరయ్య, పులి మోహన్‌రావు, రహీం పాషా, ప్రదీప్, రాంశంకర్, అలకొండ గోపి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణికి పీహెచ్‌డీ అవార్డు

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ విభాగ అధ్యాపకురాలు నాగబోయిన కృష్ణవేణికి శ్రీజగదీష్ ప్రసాద్ జబర్మల్ టిబ్రేవాల్ యూనివర్సిటీ రాజస్థాన్ వారు పీహెచ్‌డీ అవార్డు ప్రధానం చేశారు. యూనిక్ ఐడెంటిఫికేషన్ బెస్డ్ అథేంటికేషన్ ఫర్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం యూజింగ్ బయోమెట్రిక్ టెక్నాలజీ అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన సిద్దాంతానికి ఈ అవార్డు ప్రధానం చేసినట్లుగా యూనివర్సిటి వారు తెలిపారు. ప్రిన్సిపాల్ హవీలా, విభాగాధిపతి శ్రీదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మండలంలో గంజాయి సాగు కలకలం

## -గంజాయిని విక్రయానికి తీసుకెళ్తుండగా పట్టుకున్న ఎస్సై రతీష్

## -మండలంలో గంజాయి సాగు ఇదే మొదటిసారి



ఆళ్ళపల్లి, ప్రభాతవార్త :

మారుమూల ఏజెన్సీ గ్రామంలో గంజాయి సాగు కలకలం రేపింది. అంతర్గత పంటలు సాగు చేస్తూ అక్రమమార్గంలో డబ్బు సంపాదించుకోవాలని అనుకున్న రైతు గంజాయి సాగుకు సిద్ధపడ్డాడు. అక్రమమార్గంలో గంజాయిని విక్రయానికి తరలిస్తున్న తరుణంలో పోలీసులకు పట్టుపడిన సంఘటన బుధవారం ఆళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయమై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి పోలీసులకు తెలిసిన సమాచారం ప్రకారం మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన గొగ్గెల హనుమంతు తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటలో రహస్యంగా అంతర్గత గంజాయిని సాగుచేసి డబ్బులు సంపాదించవచ్చునని గుర్తు తెలియని వ్యక్తి దగ్గర గింజలు సేకరించి గంజాయి సాగు చేశాడు. తన ఆరోగ్య పరిస్థితులు బాగోలేక తన బాబాయి కొడుకును గొగ్గెల జనార్ధన్‌ను ఆశ్రయించగా అమ్మటానికి సిద్ధపడిన యువకుడు రాత్రి సమయంలో గంజాయిని రవాణాకు సిద్ధమై వాహనం కోసం రోడ్డుపై ఉండగా .. ఎస్సై రతీష్ తన సిబ్బందితో అనుమానస్థితిలో ఉన్న యువకుడిని గమనించి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. వెంటనే ఆ స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి బుధవారం కేసు నమోదు చేశారు. ఆ యువకుడు ఎండు గంజాయి సుమారు 4.5 కేజీలు, పచ్చిగంజాయి 5 కేజీల గంజాయి లభ్యమైందని, దీని విలువ సుమారు రూ.1,35వేలు ఉంటుందని తెలిపారు. ముందుగా సీ.ఐ ఇంద్ర, ఎస్సై రతీష్‌లు తమ సిబ్బందితో గంజాయి చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. హనుమంతురావు, జనార్ధన్‌లు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలియజేయ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీ.ఐ, ఎస్సైలు మాట్లాడుతూ .. మండలంలో యువత చెడు మార్గాలలో నడవ కుండా ఏజెన్సీలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లాంటి చర్యలకు గాని, మరే ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే సీ.ఐ 9440795336 ఎస్సై : 7901146351 నెంబర్‌లను సంప్రదించి సమాచారం తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రభుత్వ కళాశాల, జడ్పీ హైస్కూల్‌కు రూ.52.57లక్షల నిధులు మంజూరు

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ అభివృద్ధికి రూ.52.57 లక్షల నిధులు సీఎస్ఆర్ ఫండ్ నుండి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ హైస్కూల్‌లో అభివృద్ధికోసం ప్రతిపాదనలు పంపడంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎస్ఆర్ నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధుల ద్వారా జూనియర్ కళాశాల, హైస్కూల్ నందు పలు రకాల అభివృద్ధి పనులతోపాటు మరమ్మత్తులు చేయడం, ఆధునీకరణ పనులు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:




పాల్వంచ పట్టణ పరిధిలోని మంగళవారం అర్ధరాత్రి 11.30 గంటల సమయంలో శేఖరం బంజరలో పీడీఎస్ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పాల్వంచ రెవెన్యూ ఆర్ఐ బిక్షమయ్య ధైర్యంగా ఒక్కరే సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న టీఎస్ 28 టీఏ 2651 గల బోలేరో వాహనంని పట్టుకున్నారు. అందులో సుమారుగా 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి హడావిడి చేయడంతో వెంటనే పోలీసులకు ఆర్ఐ బిక్షమయ్య ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పట్టుకున్న బొలేరో వాహనం అక్రమ రవాణా చేస్తున్న సదరు వ్యక్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్‌కు సమాచారం అందించడంతో వారు పాల్వంచ చేరుకొని సమాచారం అందించడంతో వారు పాల్వంచ చేరుకొని సంబంధిత బాధ్యులపై సెక్షన్ 6ఏ కేసు నమోదు చేశారు.

# సూర్యం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సుజాతనగర్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:

పత్రిక సంస్థలో గత ఐదు సంవత్సరాల నుంచి జర్నలిస్టుగా పనిచేస్తూ మృతి చెందిన సూర్యం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సుజాతనగర్ సీపీఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని రజబ్ ఆలీ భవన్‌లో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుగా నిత్యం ప్రజా సమస్యలపై తన కలం ద్వారా వార్తలు రాస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండే విలేఖరి మరణించడం ప్రజలందరికీ తీరని లోటని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్ల స్థలంతో పాటు డబుల్ బెడ్‌రూం కట్టించి , రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, వేల్పుల భాస్కర్, భూక్యా కృష్ణ, ప్రభాకర్, హరినాథం, నరేష్, సుమంత్‌లు పాల్గొన్నారు.




# అప్రకటిత విద్యుత్ కోతతో రైతు కన్నీళ్లు

సుజాతనగర్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



తెలంగాణలో వ్యవసాయ అవసరాల కోసం సక్రమంగా విద్యుత్ ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సమయానుకూలంగా కరెంట్ సరఫరా చేయకుండా కోతలు పెడుతూ పక్క రాష్ట్రాలకు పోయి 24 గంటల విద్యుత్ రైతులకు ఇస్తున్నామని గొప్పలు చెప్తున్నారని ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వ్యవసాయానికి కనీసం 6 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే కరెంట్ సరిగా లేక వేసిన పంటలు ఎండుతున్నాయని, రైతులు ఘోష పెడుతున్నారని ఆయన అన్నారు. విద్యుత్ కోతలు ఆగకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సబ్ స్టేషన్‌లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించి తాళాలు వేసి రైతు బాధను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు.

# ఆర్టీసీ సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రజలకు అవగాహన కల్పించిన కళాబృందం

పినపాక, ప్రభాతవార్త :




సుదూర ప్రాంతాలను సైతం దగ్గరగా చేస్తూ నిత్యం ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ గత 90 సంవత్సరాల నుండి ప్రజల మన్ననలు పొందుతున్న టిఎస్ ఆర్టీసీని రాష్ట్ర వ్యాప్తంగా ఆదరిస్తున్న ప్రతి క్కొరికి టిఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతుందని, కళాబృందాల చేత మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు బస్ డిపోమేనేజర్ టీ.స్వామి ఆదేశాల మేరకు ప్రజా రవాణా చైతన్య రథం ఆధ్వర్యంలో ప్రజలకు ఆర్టీసీ అందిస్తున్న పలు రకాల రాయితీలు, టికెట్ల విషయంలో అందిస్తున్న రాయితీల గురించి అదేవి:గా విద్యార్థులకు, జర్నలిస్టులకు, సీనియర్ సిటిజెన్‌లకు,దివ్యాంగులకు రాయితీలు ఇస్తూ అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఇంకా అనేక సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది జేబీఎస్ మూర్తి, పీ.వీ.రెడ్డి, లోర్ధయ, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# వీకే 7 మైన్‌ను సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 మైన్‌ను టీబీజీకేఎస్ శ్రేణులతో కలిసి ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సందర్శించారు. వీకే 7 భూగర్భగని నుంచి వస్తున్న నీటిని మూడు మోటార్ల ద్వారా బయటికి తోడుతున్న దానిని వారు పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లో పడి అన్ని బెడ్లు నీళ్లతో నిండి నీరు వృధాగా పోతుందని, ఫిల్టర్ బెడ్‌ల ద్వారా కార్మిక ప్రాంతాల వారికి తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండఆ రాయలింగు, గోపు కుమార్, శనిగరపు శంకర్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, గౌస్, నిమ్మల రాజేశ్వరరావు, విష్ణు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీటీరోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:

మండలంలోని పాత బంగారుచెలక పంచాయతీలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య విస్తృతంగా పర్యటించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వారి సమస్యలను చెప్పి వాపోయారు. ఆర్లగండి గ్రామం నుంచి లక్ష్మీపురం చింతపెంటిగూడెం మీదుగా గొల్లగూడెం వరకు బీటీ రోడ్డు మంజూరై నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికి రోడ్లు ప్రారంభించలేదని ఆరోపించారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ పర్యటనలో జాటోత్ కృష్ణ, బాడిశ పాపారావు, మోహన్‌రావు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.




## శ్రీముత్యాలమ్మతల్లికి సారె పంపిన శ్రీనృసింహాసేవా వాహిని

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర మూడవ రోజు బుధవారం సందర్భంగా అమ్మవారికి శ్రీనృసింహా సేవా వాహిని వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణచైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సారెలను అందజేశారు. ఆలయానికి వచ్చిన శ్రీనృసింహాసేవావాహిని బృందానికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు కృష్ణచైతన్యస్వామి మాట్లాడు తూ .. జగాలను ఏలే కల్పవల్లి శ్రీముత్యాలమ్మఅమ్మవారు గ్రామ గ్రామాన పొలిమేరల్లో ఉంటూ గ్రామరక్షణ చేస్తున్న మహిమాన్విత ఆదిశక్తి ముత్యాలమ్మ అమ్మవారని, మా ఇంటి ఆడబిడ్డగా తలిచి నృసింహా భక్త కుటుంబంతో కలిసి అమ్మవారికి సారె ఇవ్వడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, ఆలయ ధర్మకర్తలు బాలాజీ, వేణు, నృసింహా దీక్ష స్వాములు, నృసింహా సేవా వాహిని సభ్యులు, దేవస్థానం కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, కెల్లా వేణుగోపాల్, బర్రి నర్సింహారావు, బైరెడ్డి విశ్వేశ్వరరావు, కెల్లాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికేట్ నమోదు కార్యక్రమం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాచలం విభాగం ఆధ్వర్యంలో నడవ లేని రిటైర్డ్ వృద్ధులకు లైఫ్ సర్టిఫికేట్‌లను సంఘం అధ్యక్షుడు జి.భూషణరావు బుధవారం వారి ఇంటింటికి తిరిగి నమోదు చేశారు. ఈ సందర్భంగా భూషణరావు మాట్లాడుతూ .. గత నెలలో 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఫింఛన్‌దారుల నుండి టీఏపీపీ లైఫ్ సర్టిఫికేట్ నమోదు కార్యక్రమం నిర్వహించబడిందని, ఈ తరుణంలో నడవలేని వారు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దీంతో నేరుగా వారి ఇండ్ల వద్దకే వెళ్ళి టీఏపీపీ లైఫ్ సర్టిఫికేట్ నమోదు చేపట్టడం జరిగిందని అన్నారు.

## భారతీదేవీ సంవత్సరీకానికి హాజరైన తుమ్మల

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలోని తాళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్ళూరి పంచాక్షరయ్య సతీమణి భారతీదేవీ సంవత్సరీకానికి టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం హజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరిట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ప్రతిరూపాలు గరగలు

**-వైభవోపేతంగా ప్రథమ ఊరేగింపు**

**-శ్రీముత్యాలమ్మ వారిజాతరలో పాల్గొన్న భక్తజనం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ వారి 22వ



జాతరలో మూడవ రోజు బుధవారం అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ నెల 6వ తేదీ నుండిప్రారంభమైన జాతర 14వ తేదీతో ముగుస్తుంది. 9 రోజుల పాటు జరిగే అమ్మవారి జాతరలో మూడు ఊరేగింపులుగా అమ్మవారి



ప్రతిరూపాలైన గరగలు ఊరేగింపులు దుమ్ముగూడెం గ్రామం పురవీధుల్లో నిర్వహిస్తుంటారు. మొదటి గరగల ఊరేగింపు కార్యక్రమం బుధవారం అంగరంగవైభవంగా మేళతాళాలు డప్పువాయిద్యాలు, భక్తుల నృత్యాల నడుమ అంగరంగవైభవంగా నిర్వహించారు. మగవారు ఆడవారి వేషధారణలతో గరగలను తలపై ఉంచుకుని గ్రామంలో ఇంటింటికి తిరిగి భక్తుల పూజలను అందుకుంటారు. గరగల ఊరేగింపు ప్రారంభంలో అమ్మవారిదేవాలయం వద్ద గరగలను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ధ్వజస్థంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రధాన గుడి చుట్టూ గరగలు మూడు పర్యాయాలు ప్రదర్శనలు చేసి దేవాలయం నుండి గ్రామంలోకి బయలు దేరాయి. ఈ ఘట్టాన్ని తిలకించేందుకు అనేక మంది భక్తులు అమ్మవారి దేవాలయం వద్దకు వచ్చి తిలకించి భక్తితో పులకించి పోయారు. జాతర మూడవ రోజు అమ్మవారికి, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు అలంకరణలను నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని 9 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాత్రి 8 గంటలకు విశాఖపట్నం చెందుర్తి మండలం వారిచే రాగనేత్ర ఆర్కెస్ట్రా (అందుల సినీ సంగీత



విభావరి) ప్రేక్షకులను ఆలరించాయి.

# ఎస్ఎస్‌సీ విద్యార్ధులు 10 కి 10 జీపీఏ సాధించాలి

**-ఎస్ఎస్‌సీ విద్యార్ధులకు ప్రత్యేక మెనో అమలుచేయాలి**

**-కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేసిన డీడీ రమాదేవీ**

**-దుమ్ముగూడెం మండలంలో పలు ఆశ్రమ పాఠశాలలు పరిశీలన**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ఎస్ఎస్‌సీ విద్యార్ధులు 10/10 జీపీఏ మార్కులు సాధించాలని భద్రాచలం ఐటిడిఏ డీడీ ఎం.రమాదేవీ సిబ్బందికి, విద్యార్ధులకు తెలిపారు. మండల పరిధిలోని ఆర్సీ పేట, కే.రేగుబల్లి, మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాలలను ఆమె సందర్శించి పరిశీలించారు. కే.రేగుపల్లిఆశ్రమ పాఠశాలలో బుధవారం రాత్రి బస చేసి



విద్యార్ధులకు నిర్వహిస్తున్న స్టడీ క్లాసులను, ప్రత్యేక మెనూను పరిశీలించారు. స్టడీ కాసుల్లో డ్యూటీలు చేస్తున్న ఉపాధ్యాయుల పనితీరును ఆమె పరిశీలించి తగు సూచనలు, సలహాలను పరిశీలించారు. ఎస్ఎస్‌సీ చదువుతున్న విద్యార్ధులకు ప్రత్యేక స్టడీ తరగతులతో పాటు ప్రత్యేక మెనూను అమలు చేయాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించి 10/10 జీపీఏ మార్కులు సాధించాలని ఆమె ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్ధులతో కలిసి కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో వసతి గృహంలో నిద్రించారు. గురువారం ఉదయం విద్యార్ధులకు అందుతున్న స్టడీ హవర్స్‌ను పరిశీలించి యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-మంగువాయిబాడువ ఆశ్రమ పాఠశాల సందర్శన**

భద్రాచలం ఐటిడిఏ డీడీ రమాదేవీ గురువారం ఉదయం 6.30 గంటలకు మండల పరిధిలోని మంగువాయిబాడువ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి హెచ్.ఎం వీరాకుమారిని అడిగి తెలుసుకున్నారు. 10 పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత సాధించాలని 10/10 జీపీఏ మార్కులు సాధించాలని విద్యార్ధులతో ముఖాముఖి మాట్లాడి , విద్యార్ధులకు అందుతున్న ప్రత్యేక మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో పీ.నర్సింహారావు, కే.రేగుబల్లిహెచ్ఎం డీ.నాగమణి, మంగువాయిబాడువ హెచ్ఎం వీరాకుమారి, పలువురు ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం .. పాఠశాలను పునఃనిర్మిద్దాం

**-సీఎస్ఐ పాఠశాల పూర్వ విద్యార్ధుల పిలుపు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

చిన్నతనంలో దుమ్ముగూడెం సీఎస్ఐ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన విద్యార్ధులందరూ చేయి చేయి కలిపి దుమ్ముగూడెంలోని సీఎస్ఐ పాఠశాల ఆవరణలో నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేద్దామని, ఆ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్ధులు 1975లో 5వ తరగతి, 1980లో 5వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్ధులు కొర్రపాటి సూర్యప్రకాష్, ఎం.డీ.జానిపాషా, పిలుపునిచ్చారు. దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల పూర్తిగా శిథిలావస్థమై కూలీపోవడంతో



అక్కడ చదువుకునేందుకు విద్యార్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని గమనించి పూర్వ విద్యార్ధులంతా ఏకమై నూతన భవన నిర్మాణాన్ని, బాత్‌రూం, టాయిలెట్స్‌ను నిర్మించేందుకు నడుం కట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఆవరణలో ఈ నెల 5వ తేదీన నూతన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణం పూర్తి అయ్యేందుకు సుమారు రూ.6 లక్షల నుండి రూ.7లక్షలు వ్యయం అవుతుందని ఆ పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్ధులందరూ తమ వంతు సహాయాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. సీనియర్, జూనియర్‌లు అనే తేడా లేకుండా ఆ పాఠశాలలో చదవిన ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని, పాఠశాల నిర్మాణ పనులు ప్రారంభం అయినందున తమ వంతు సహాయ సహాకారాలు అందించాలని, త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయడానికి సహకరించాలని, విద్యార్ధుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేయి చేయి కలిపి పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేద్దామని వారు పిలుపునిచ్చారు. సహాయం చేయదలుచుకున్న పూర్వ విద్యార్ధులు 9848520005 నెంబర్‌ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రేవంత్‌రెడ్డి అసాంఘీక మాటలపై చర్యలు తప్పవు

### ప్రజలు రేవంత్‌రెడ్డిని తరిమికొడుతారు

### రేవంత్ మాటలు పార్టీపరమైనవా? వ్యక్తిగతమా? చెప్పాలి

### మండిపడ్డ ఎమ్మెల్యేలు పెద్ది, ఆరూరి, చల్లా, గండ్ర, నన్నపునేని



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
పాదయాత్రలో ప్రజల స్పందన కరువైన తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రచారం కోసం ప్రగతి భవన్ మీద నక్సలైట్లు గ్రెనైడ్లు వేయాలని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని, ఇలాంటి అసాంఘీక మాటలపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని, ప్రజలు తరిమికొడుతారని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపనేని నరేందర్‌లు హెచ్చరించారు. ములుగులో పాదయాత్ర మొదలు పెట్టిన రేవంత్‌రెడ్డి ప్రజల నుంచి స్పందన లేక, నర్సంపేటలో జనం తిరబడితే వాహనంలో ఎక్కి పారిపోయి ప్రగతి భవన్‌పై నక్సలైట్లు గ్రైనేడ్లు వేయాలని మహబూబాబాద్‌లో మాట్లాడడంపై నేడు అసెంబ్లీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశం పెట్టి మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు. వెంటనే క్షమాపణలు చెప్పకపోతే తగిన పరిణామాలుంటాయన్నారు. రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా? వ్యతిరేకిస్తుందా? ఆ పార్టీ సీనియర్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాటలు పార్టీపరమైనవి అయితే ఒక విధానంలో, వ్యక్తిగతమైనవి అయితో మరొక విధానంలో వ్యవహరించాల్సి వస్తుందన్నారు. నక్సలైనట్లను నిషేదించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని రేవంత్‌రెడ్డి ఈ మాటలతో వ్యతిరేకిస్తున్నారా స్పష్టం చేయాలన్నారు. గాంధేయవాదంతో వ్యవహరించే కాంగ్రెస్ నేడు తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గాడ్సే విధానంలో వెళ్తుందన్నారు. పిసిసి అధ్యక్షుడు ఆ పార్టీని సర్వనాశనం చేస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డిని పిసిసి అధ్యక్షుడుగా పెట్టుకోవడమే కాంగ్రెస్‌కు ముప్పు అన్నారు. ఆయనకు ఎక్కడ అడుగు పెడితే అక్కడ ఖతమన్నారు. బిజెపిలో ఉంటే అక్కడ పార్టీ లేవలేదు. తెరాస పార్టీలో ఉన్నప్పుడు ఉద్యమం లేవలేదు. బయటకు వెళ్లగానే ఉద్యమం ఊపందుకుంది. టిడిపికి వచ్చి దానిని నాశనం చేశాడన్నారు. రేవంత్‌రెడ్డిని ఐటెం సాంగ్‌గా చూస్తారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేసింది రేవంత్‌రెడ్డే అన్నారు.

## సమాచార హక్కు ప్రజామిత్ర సహాయక కేంద్రం ప్రారంభం



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 08**
సమాచార హక్కు వికాస సమితి వరంగల్ జిల్లా ప్రజామిత్ర సలహా కేంద్రం కార్యాలయాన్ని నగరంలోని కరీమాబాద్‌లో బుధవారం ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సాదుల పూర్ణచందర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా చైతన్యం కోసం సరైన సమయంలో నిర్ణయాలకోసం ప్రభుత్వంలో న్యాయమైన మార్గాలకోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రజామిత్ర సహాయ కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సలహాలు అందివ్వడానికి కార్యాలయంలో ఎప్పుడూ అందుభాటులో ఉంటామని అన్నారు. సామాన్య ప్రజానీకం చట్టాలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని తమ సమస్యలను స్వయంగా పరిష్కరిచుకునేలా అభివృద్ధి చేందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గుటోజు వేణు, బుదారపు సాంబయ్య, పుప్పాల శ్రీనివాస్, పోరండ్ల శ్రీధర్, కండకట్ల కృష్ణ, ఎ,కావ్య, ఎస్.ప్రభ, డి.ప్రవీణ్, వి.శ్రీకాంత్, టి.బాబు, కె.సరస్వతి, ఎన్.హైమ, ఎ.రాజమణి, బనగాని వెంకటేశ్, సిహెచ్.రమేశ్, చిదిరాల ముఖేశ్ కుమార్, అలువాల స్వప్న, కొయ్యల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మెరీస్ స్కూల్‌లో కలర్స్‌డే సంబరాలు

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 08:**
హసన్‌నర్తి మండలం 66వ డివిజన్ లోని సెయింట్ మెరీస్ హైస్కూల్‌లో బుధవారం కలర్స్‌డే సంబరాలు ఘనంగానిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల విధ్యార్థులు ప్రకృతిలోని రంగులను మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగ పడుతాయో వాటి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వివిద పాటల రూపంలో, నాటకాల రూపంలో ప్రదర్శించారు. కొంత మంది విధ్యార్తులు ఇంధ్రదపుస్సులోని ఏడు రంగులను ప్రదర్శిస్తూ అలాంటి వస్త్రాలను ధరించి కనులకు విందుగా నిలిచారు. అనంతరం పాఠశాల ఆవరణలో బెలూన్లతో అందంగా అలంకరించి విధ్యార్థుల నైపుణ్యాన్ని నిరూపించు కున్నారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విధ్యార్థులు మానసికంగా ఆటపాలతో పోటీతత్వం అలవాటు చేసుకుంటారని అన్నారు. ఇంధ్రదనుస్సులోని రంగలు మాదిరిగానే మనిషి జీవితంలో ఒడిదుడుకులు ఉటాయని కష్టం అయినా నష్టం అయినా వాటిని అలవరుచుకుని ముందుకు వల్లాలని సూచంచారు. విధ్యార్థులు చదువు జ్ఞానం భవిష్యత్తులో జీవితాన్ని ఎలా చక్కదిద్దుకోవాలని తెలిపారు. కలర్‌డే ప్రోగ్రాంకు మూడు రోజులుగా విధ్యార్థులను తీర్చిదిద్దిన విజయ రాణి, ప్రియాంక, రవి నాయర్, అంజద్, సతీష్, లను ప్రత్యేకంగా అభనందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గడ్డం వెంకటేశ్వర్లు, బధ్రీనాథ్ రెడ్డి, సదానందం తదితరులు నాల్గొన్నారు.






## ధలిత హక్కుల పోరాట సమితి జిల్లా కోకన్వీనర్‌గా నిమ్మల మనోహర్



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని గోపాల్ పూర్ గ్రామానకి చెందిన నిమ్మల మనోహర్‌ను జిల్లా కోకన్వీనర్‌గా నియమించినట్లు జిల్లా ఇంచార్జి మధ్యల ఎల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా నిమ్మల మనోహర్ మాట్లాడుతూ తాను పార్టీలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవకాశానిన ఇచ్చిందని ధళితుల కోసం శక్తి వంచన లేకుండా ధళితుల అభివృద్ధికోసం కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మునిగాల భిక్షపతి ఎల్కతుర్తి మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, మర్రి శ్రీనివాస్ జిల్లా రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లికుదుర్ల గ్రామాన్ని సందర్శించిన డిపివో



**వేలేరు,ఫిబ్రవరి08,ప్రభాతవార్త**
మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో డిపివో జగదీశ్వర్ బుధవారం పర్యటించారు. పల్లెప్రగతి కార్యక్రమం తనిఖీలో భాగంగా నర్సరీ, వైకుంఠదామం, పల్లెప్రగతివనం, పల్లెసెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించారు. అలాగే గ్రామ పంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో విమల, కార్యదర్శి వెంకటేష్ ఉన్నారు.

## హైదరాబాద్‌లో ధర్నాకు బయలు దేరిన మహిళలు

### జెండా ఊపి ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు జక్కు రాజు



**కమలాపూర్,ప్రభాతవార్త**
మండల కేంద్రంలో సుమారు 40మంది మహిళలు హైదరాబాద్‌లో జరగనున్న మద్యాహ్నా భోజనం కార్మికుల ధర్నాకు బయలు దేరి వెళ్లారు.ఈ సందర్బంగా దర్నాకు బయలుదేరిన వాహనలను సిఐటియు జిల్లా అధ్యక్షులు జక్కు రాజుగౌడ్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో మధ్యాహ్నా భోజనం జిల్లా అధ్యక్షులు ధర్మల రామూర్తి,సిపిఐ పార్టీ మండల నాయకులు కొలుగూరి బాలరాజు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతం లబ్దిదారులకు సకాలంలో అందివ్వాలి

### ఐసిడిఎస్ ఉర్సు సెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి

**వరంగల్ ప్రబాతవార్త ఫిబ్రవరి 08:**
జాతీయ పోషకాహార సంస్థ (ఎన్.ఐ.ఎన్) వారి సంకేతిక సహకారంతో అంగన్వాడి కేంద్రాల్లో 7నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అందించాల్సిన బాలామృతాన్ని లబ్దిదారులకు సకాలంలో అందేలా చూడాలని ఐసిడిఎస్ వరంగల్ ఉర్సుసెక్టార్ సూపర్‌వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. బుధవారం 32వ డివిజన్‌లోని విమ్స్ కాలేజి, ఎస్ఆర్‌ఆర్ తోట..2, భీరన్నకుంట, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనికీ చేశారు. బాలామృతం స్వచ్ఛమైన గోధుమ పిండి, వేయించిన శనగపప్పు, పంచదార, రిఫైండ్ ఆయిల్, పాలపొడి, కాల్షియం, ఐరన్, విటమిన్..ఏ, బి1,బి2,సి పోలిక్ యాసిడ్ బి12 విటమిన్ జింక్ నియాసిన్ ఖనిజ లవణాలతో తయారు చేయబడిందని తెలిపారు. 7నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు వేడి నీళ్లలో ప్రతిరోజు వంద గ్రాములు కలిపి మూడు పూటలా అందివ్వాలని సూచించారు. ఎవరైనా దర్వినియోగం చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని బాలామృతం ఎడిగే పిల్లలకు శారీరకంగా ఉపయోగ పడుతుందని అంగన్‌వాడి నిర్వాహకులకు ఆదేశించారు.

## మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

**మామునూర్,ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కొమ్ము మ్ర చంద్రయ్య(48)ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న స్తానిక నాయకులు ఈదురు విక్టర్‌తో పాటు పలువురు సంఘటన స్థలానికి చేరుకొని మృతిడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.

పరామర్శలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స ్పందనగౌడ్ తదితరులు ఉన్నారు.





# మనోహరంగా రామయ్య కళ్యాణం





*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సాయి కుటుంబానికి అండగా ఉంటా....

### మృతదేహాన్ని మధిర తీసుకువచ్చేందుకు కృషి

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :* అమెరికాలో మృతి చెందిన మహాంకాళి శ్రావిక్ (సాయి) కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం తెలిపారు. అమెరికాలో తుపాకి పేలిన ఠసంఘటనలో మృతిచెందిన మహాంకాళి సాయి కుటుంబాన్ని మధిరలో ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారు. తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఓదార్చిన కమల్‌రాజ్ విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులను ఓదార్చిన కమల్‌రాజ్ విషయాన్ని తెలుసుకున్న వెంటనే మంగళవారం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు సహా అమెరికాలోని తానా ప్రతినిధులతో సాయి ప్రమాద సంఘటనతో పాటు కుటుంబానికి జరిగిన నష్టానికి పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు మృతదేహాన్ని త్వరితగతిన స్వస్థలానికి చేర్చే విధంగా అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని కోరారు. ఇదే విషయమై కుటుంబ సభ్యులకు వివరించిన ఆయన మరో మారు తానా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారిని కోరారు. ఈ క్రమంలో స్పందించిన తానా ప్రతినిధులు తమ



వంతు బాధ్యతగా అవసరమైన చర్యలు చేపడుతున్నామని సాయం మృతి సంఘటనపై ఇప్పటికే పోలీసులు విచారణ చేపడుతున్నారని తెలిపినట్లు లింగాల తెలిపి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు లింగాల కమల్‌రాజు తెలిపారు. కమల్‌రాజు వెంట పట్టణ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ వైవి అప్పారావు, కరివేత సుధాకర్, వలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన చైర్ పర్సన్

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*



మున్సిపాలిటీలోని మధిర పెద్ద చెరువుపై నిర్మిస్తున్న ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు దాదాపుగా పూర్తికానున్నా యని త్వరలోనే వీటిని పూర్తి చేసి ప్రారంభోత్స వానికి సిద్ధం చేయనున్నట్లు స్థానిక కౌన్సిలర్ మల్లాదివాసు వాడికి వివరించారు. ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణం సంతరించుకోనునదని అన్నారు. చైర్ పర్సన్ వెంట కమిషనర్ అంబటి రమాదేవి, ఏఈ నరేష్‌రెడ్డి ఉన్నారు.

**- కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని 18ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ కోరారు. 10వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.

### అఖిల్ సాయి మృతి పట్ల భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :* అమెరికాకు ఉన్నత చదువుల కొరకు వెళ్ళిన మధిర పట్టణానికి చెందిన మహాంకాళి అఖిల్ సాయి అమెరికాలో ప్రమాదవశాత్తు సెక్యూర్టీ గార్డు తుపాకీ మిస్ ఫైర్ అయి మృతి చెందిన విషయం తెలుసుకుని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం,. సానుభూతిని తెలిపారు. ఉన్నత చదువులకని అమెరికాకు వెళ్ళిన అఖిల్‌సాయి ప్రమాదవశాత్తు మరణించడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత మధిర వెళ్ళి అఖిల్‌సాయి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నట్లు వెల్లడించారు.

### జాతీయ స్థాయి గీతారచన పోటీల్లో కెవికి ప్రథమ బహుమతి

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*



రాజాధిక అమృత్ మహోత్సవాలలో భాగంగా జాతీయ గీతాలాపన రచన పోటీలలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని మయధిరకు చెందిన సుశీల విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వరరావు సాధించారు. జాతీయ స్థాయిలో జనవరి 22,న నిర్వహించిన దేశభక్తి గీత రచన పోటీలలో దేశభక్తిని,. జాతీయ ఔనాత్యాన్ని గీతారచన రూపంలో కెవి రచనకు ప్రథమ స్థానం దక్కడం గమనార్హం. ఆజాదీకా అమృత మహోత్స వ జాతీయ స్థాయి ప్రథమ బహుమతి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 10వేలు అందుకోనున్నారు. విద్యవేత్తగా విద్యా సంస్థల అధినేతగా మాత్రమే పరిచయం ఉన్న కెవి రచనలు, కవిత్వంలో కూడా తన ప్రతిభను ప్రదర్శించడంతో పాటు ప్రథమ బహుమతిని సాధించడం పట్ల ప్రముఖులు అభినందనలు తెలిపారు.

### మతిస్థిమితం లేని వ్యక్తిని చేరదీసిన ఆర్కేరెస్క్యూ టీమ్

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని దెందుకూరు నుండి ఖమ్మంపాడు వెళ్లే రహదారిపై దుస్తులు లేకుండా మతిస్థిమిత్తం లేఐన వ్యక్తి సుబాబుల్ తోటలలో ఉండగా అతన్ని రిస్క్యూటీం చేరదీసింది. మధిర ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి విధి నిర్వహణలో భాగంగా చిలుకూరుకు వెలుతున్న క్రమంలో సదరు వ్యక్తిని చూసిన ఆయన మానవతాదృక్పదంతో అతనికి సవరియలు చేసి ఆర్కే ఫౌండేషన్ రిస్క్యూ టీకు సమాచారం ఇచ్చారు. స్పందించిన దోర్నాల రామకృష్ణ, జ్యోతి వెళ్లి అతనికి సంబంధించిన వివరాలు అడగగా ఏమి చెప్పలేని స్థితిలో ఒంటినిండా గాయాలతో ఉన్నాడు. ఆర్కే ఫౌండేషన్ బాధ్యులు వెంటనే అతనికి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో తగు వైద్య చికిత్సలు అందించి అనాథ ఆశయానికి తరలించారు. ఇతని ఆచూకీ తెలిసినవారు ఆర్కే ఫౌండేషన్ రిస్క్యూ టీంను సంప్రదించాలని కోరారు.

## పూర్తి అయిన 10వ తరగతి అంతర్గత రికార్డుల పరిశీలన : ఎంఈవో



*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :* మధిర మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల అంతర్గత మార్కులకు సంబందించిన రికార్డులను ప్రధానోపాధ్యాయుల బృందం 3టీంలుగా ఏర్పడి పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ తెలిపారు. ఈ టీం లీడర్స్ గా టీవీఎం పాఠశాల హెచ్ఎం ఎం నారాయణ, ఇల్లూరు హెచ్ఎం జీవీఎస్ రాజు, మహదేవపురం హెచ్ఎం బి నాగేశ్వరరావులు వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల అంతర్గత రికార్డులు పరిశీలిస్తూ, తగు సూచనలు తెలియజేస్తూ పరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ వెరిఫికేషన్ సకాలంలో పూర్తి చేసినందుకు టీం లీడర్లకు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పర్యవేక్షణ టీం సభ్యులుగా బి సంగమేశ్వరరావు, పి అహ్మద్ ఖాన్, డి బీమ్‌శంకర్, తోట నర్సింహారావు, జె సురేష్, సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, అబ్దుల్ బక్షీ, కృష్ణ, కె జయరాజు, బీవీబీఎస్ఎం శర్మ, ఆర్ విజయశ్రీలు వ్యవహరించారు.

## టాపన ర్యాంక్ సాధించిన విద్యార్థిని సత్కరించిన గ్రామస్తులు



*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :* దేశంలోని ఐఐటీలలో ప్రవేశం కోసం నిర్వహించే ఎఈఈ మెయిన్స్ ఫలితాలలో మాటూరుపేట విద్యార్థి సాదం వెంకటనారాయణ కుమారుడు సాధం రామకృష్ణలు ట్యాప్ ర్యాంక్ సాధించారు. మంగళవారం ప్రకటించిన జెఈఈ మెయిన్స్‌లో 98.4పర్సంటేజ్ సాధించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు, టీఆర్ఎస్ నాయకులు విద్యార్థి రామకృష్ణతో పాటు అతని తల్లిదండ్రులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావూరి రామారావు,వ గ్రామ వైస్ సర్పంచ్ అన్నెం గోపాలరావు, గడ్డం రామారావు, రెంటపల్లి కోటయ్య, బాణాల రంగారావు, సుంకర భాస్కర్‌రావు, ముదిగొండ లక్ష్మీనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ గుర్రాలు శ్రీనివాసరెడ్డి, ఎగటేల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ర్యాంకర్‌కు అభినందన

*మధిర, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :* జెఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ ఫలితాలలో భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్, మధిర, ఐఐటీ ఫౌండేషన్



పూర్వ విద్యార్థి ఐలూరి మహేందర్ రెడ్డి, 98.08పర్సంటైజ్‌తో జెఈఈ అడ్వాన్స్‌డ్‌కి అర్హత సాధించారు. మహేందర్‌రెడ్డికి ఫిజిక్స్‌లో 98.17, కెమిస్ట్రీ 95.77, మ్యాథ్స్ 97.03పర్సంటేజ్ సాధించారు. ఇంతటి విజయం సాధించిన ఐలూరి మహేందర్‌రెడ్డిని ఈ విజయానికి కారణమైనటువంటి విద్యార్థి తల్లిదండ్రులు ఐలూరి బిక్షం రెడ్డిలను లక్ష్మీ, ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, డీన్ కటికల రవీందర్‌రెడ్డి, త్రివేణి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ కరస్పాండెంట్ విద్యాలత, వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్‌లు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
పట్టణంలోని వడ్డెరబజారు, చిన్నంశెట్టిబజార్‌కు చెందిన క్రీడాకారులకు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి చేతుల మీదుగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సూచనల మేరకు రెండు వాలీబాల్ కిట్‌లను బుధవారం పంపిణీ చేశారు. క్రీడాకారులను అవసరాన్ని తెలుసుకున్న మెచ్చా మేనల్లుడు తాటి ప్రదీప్ చంద్ర వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, ఊట్లపల్లి సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి, దేరంగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళవారిగూడెంలో హాత్ సే హాత్ జోడో యాత్ర



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం గ్రామంలో బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో గల మల్లేశ్వర స్వామి శివాలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ఉప్పల రాజశేఖర్, మద్దిశెట్టి సత్యప్రసాద్, దుర్గారావు, కొప్పుల శ్రీను, దుర్గారావు, లక్ష్మణరావు, నరదల సర్వేశ్వరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కట్ట మైసమ్మ జాతర

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా నిర్వాహకులు జాతరకు సంబంధించి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా బిఆర్ఎస్ నాయకులు జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, తాటి ప్రదీప్ చంద్ర తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

## కట్టమైసమ్మను దర్శించుకున్న వగ్గెల పూజ



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ బుధవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వేంచేసి ఉన్న కట్టమైసమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో అమ్మవారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, బండారు మహేష్, బూసి పాండురంగ, నరేష్, రామారావు, సందీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రస్థానం పాదయాత్రలో పాల్గొన్న సోయం



*దమ్మపేట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
వైఎస్ షర్మిల నిర్వహిస్తున్న ప్రజాప్రస్థానం పాదయాత్రలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకుడు సోయం వీరభద్రం పాల్గొన్నారు. బుధవారం ప్రజాప్రస్థానం పాదయాత్ర జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 230వ రోజు షర్మిల పాదయాత్ర జరుగుతుండగా సంఘీభావం తెలుపుతూ కొంతసేపు పాదయాత్రలో వీరభద్రం పాల్గొన్నారు. ఈ క్రమంలో జిల్లాలోని 5 నియోజకవర్గాల పరిస్థితులపై భవిష్యత్‌లో తీసుకోవాల్సిన పార్టీ వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై మార్గనిర్దేశం, పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యక్రమాలపై వివరించినట్లు సోయం తెలిపారు.

## నేడు పామాయిల్ రైతులకు అవగాహన కార్యక్రమం

*దమ్మపేట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*



దమ్మపేట మండలంలో కొత్తగా పామాయిల్ చేయు రైతులకు నేడు అనగా గురువారం పామాయిల్ సాగుపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పట్వారిగూడెం రైతువేదిక వద్ద ఉదయం 11గంటలకు జరుగు ఈ కార్యక్రమానికి వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు పాల్గొంటారని కావున కొత్తగా సాగు చేసే రైతులు హాజరు కావాలని తెలిపారు. అదే విధంగా కొత్తగా సాగు చేసే రైతుల వద్ద దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామీణ అవసరాలు తీర్చే పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించక పోవడం అన్యాయమన్నారు. ఏ ప్రభుత్వ శాఖలో లేని విధంగా మల్టీపర్పస్ విదానం గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉందని ఈ విదానాన్ని రద్దు చేయాలని, నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేశపాక నర్సింహారావు, మురళి, ముత్తారావు, వెంకటప్పయ్య, శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళి అర్పించిన దిండిగల

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ బుధవారం ఆంధ్రా వెళుతూ స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహంకు నివాళి అర్పించారు. తెలంగాణ సరిహద్దు అశ్వారావుపేటలో 2001 నుండి తెరాస ఉద్యమ ప్రస్థానం 2014 వరకూ అనే ఆటు పోట్లు ఎదుర్కొంటూ ఆంధ్రా గుమ్మంలో అనేక అవమానాల మధ్య ధైర్య సాహసాలతో రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న సందర్భంలో 2013 ఉద్యమంలో భాగంగా తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటడానికి రింగ్‌రోడ్ సెంటర్‌లో ఆరు అడుగుల తెలంగాణ తల్లి విగ్రహం ఉద్యమ నాయకులు ముబారక్ బాబ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు తెలంగాణ అసెంబ్లీ టైగర్ తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించగా అప్పుడు జిల్లా అధ్యక్షులుగా దిండిగల రాజేందర్ ఉన్నారు. ఈ క్రమంలో విగ్రహాన్ని దర్శించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.




## నియోజక వర్గ సమస్యలపై షర్మిలకు వివరించిన సోయం



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త) :*
అశ్వారావుపేట నియోజకవర్గ సమస్యలపై వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలమ్మకు భద్రాద్రిజిల్లా వైయస్సార్‌టిపి అధ్యక్షులు , మండలానికి చెందిన సోయం వీరభద్రం వినతిపత్రం అందించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తన పార్టీ భవిష్యత్తుపై రాజకీయంగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో చర్చించినట్లు సోయం వివరించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ లో పాదయాత్ర చేస్తున్న షర్మిలమ్మను కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోయం మాట్లాడుతూ ప్రజా ప్రస్థానం 230 వరోజు పాదయాత్ర లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై పార్టీ అధినేత్రి తో మాట్లాడానని అన్నారు. 2024 లో జరిగే ఎన్నికలలో తమ పార్టీ నుండి ఖచ్చితంగా పోటీలో ఉంటామని, ప్రజలు తప్పకుండా తమ పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వైయస్సార్‌టిపి అధ్యక్షులు నెట్టా రామకృష్ణ, సోయం కృష్ణ,అశ్వారావుపేట మండల అధ్యక్షులు కొనకళ్ళ శ్రీనివాస్, తాటి రమణ, తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న గారపాటి దంపతులు



*దమ్మపేట, ఫిబ్రవరి 8 (ప్రభాతవార్త):*
గారపాటి సూర్యనారాయణ-అనురాధ దంపతులు అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. మండలపల్లి ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన చింతలచెరువు అంజలి పాఠశాలలో మధ్యాహ్నభోజన కార్మికురాలిగా పనిచేస్తుంది. కాగా ఇటీవల కళ్ళుతిరిగి కింద పడటంతో తలకు బలమైన గాయం కాగా నడవలేని పరిస్థితిలో ఇంటివద్దే ఉంటూ అవస్థలు పడుతుంది. కాగా విషయం తెలుసుకున్న గారపాటి దంపతులు ఆమెను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అదే విధంగా రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఇక్కడ తగ్గని పక్షంలో ఖమ్మం తీసుకువెళ్ళి ఎంపి నామా నాగేశ్వరావు చొరవతో ఇంకా మెరుగైన వైద్యం అందిస్తానని గారపాటి సూర్యనారాయణ పేర్కొన్నారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతస్థానం పొందాలి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8

విద్యార్థులు క్రమశిక్షణతో తాము ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత స్థానం పొందాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు,ఎంఇవో జయరాజులు అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న క్రమంలో అల్పాహారం అందించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు.ఎస ఐ పి రామారావు చొరవతో పర్సా ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు విజయలక్ష్మీ దంపతుల సహకారంతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటుకు సంబంధించి గోదుమ రవ్వ, ఆయిల్‌ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవిన విద్యార్థులు నేడు ప్రభుత్వ ఉద్యోగాలలో రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నత చదవులు అభ్యసించటంతోపాటు మెరుగైన బోధన పద్ధతులద్వారా బోధన చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యను అందించే క్రమంలో వివిధ కోర్సులను ప్రవేశపెడుతుం దన్నారు పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. నేడు ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు సమకూరుస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యను ఇష్టంతో చదివి కష్టపడితే ఉన్నత లక్ష్యం సాధించవచ్చని తెలిపారు. కారేపల్లి, గేటు కారేపల్లి, బాజుమల్లాయి గూడెం, మాణిక్యారం కొమట్లగూడెం, పేరుపల్లి, విశ్వనాదపల్లి, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అల్పాహార వస్తువులను అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పవన్‌కుమార్, విశ్వనాధపల్లి హెచ్ఎం రాంబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్ అన్నారు. సింగరేణి మండలం బాగ్యనగర్‌తండాలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ సూచనల మేరకు బుధవారం ఎంపిడివో చంద్రశేఖర్‌రావుతో పాటు సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను అన్ని వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తుందన్నారు. ప్రజలకు కంటిచూపు సమస్యల నుండి పరిష్కరించే క్రమంలో కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చినట్లు చెప్పారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటంతోపాటు కంటి అద్దాలు అందజేస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మర్సకట్ల రోశయ్య, బుక్యా రాంకిషోర్‌నాయక్, అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గుగులోతు సురేష్, ఎఎన్ఎం సుశీల పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాములునాయక్ రాజీనామా చేయాలి: రాజశేఖర్ సవాల్

**-దమ్ముంటే తక్షణమే రాజీనామా చేసి మరలా గెలవాలి-ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తాతా మధుపై ఫైర్**

**చైర్మన్ మీద అవిశ్వాసం పెడితే ఎదుర్కొంటాం**

వైరా, ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గంలో మాపై ప్రజలకున్న విశ్వాసం, నమ్మకమే ఎమ్మెల్యే గెలుపుకు కారణమని, తక్షణమే ఆ పదవికి రాజీనామా చేసి దమ్ముంటే గెలవాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సవాల్ విసిరారు. బుధవారం వైరాలో వాసవి కళ్యాణ మండపంలో మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్‌తో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు పదవులు అయాచితంగా, ఊరికే రాలేదని, తమ శ్రమను గుర్తించి మా కష్టార్జితంతోనే వచ్చాయని గుర్తు చేశారు. 2018లో ఆనాడు రాములునాయక్ అంటే నియోజకవర్గ ప్రజలకు తెలియదని, తమ పట్ల విశ్వాసం, జనామోదం ఉండటం వలనే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషితో ఎమ్మెల్యే రాములునాయక్ గెలుపొందారని అన్నారు. అంత దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలన్నారు. అమెరికాలో ఉండి జోడు పదవులు తెచ్చుకున్న తాతా మధు తన పదవులను కాపాడుకోవడం కోసం మ్లాడుతున్నారని, ఈసారి ఎన్నికల్లో శ్రీనివాసరెడ్డి మీద పోటీ చేసి డిపాజిట్ తెచ్చుకుంటే రాజకీయాల నుండి తాము శాశ్వతంగా తప్పుకుంటామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జనహృదయనేత అని, జిల్లాలో ఎన్నో



కుటుంబాలను ఆపదలో ఆదుకున్నారన్నారు. వైరా నియోజకవర్గంలో విజయబాయిని అభ్యర్థిగా ప్రకటించగానే బిఆర్ఎస్ నాయకుల్లో వణుకు ప్రారంభమైందని అన్నారు. ఎమ్మెల్యే అస్తులు శ్రీనివాసరెడ్డి వ్రాయించుకున్నారని ఆరోపణలు చేస్తున్నారని, ఎమ్మెల్యేకు చదువు రాదా...అని ఎదురు ప్రశ్నించారు. తాము విలువలతో కూడిన స్నేహపూర్వక రాజకీయాలే చేశామన్నారు. మీలా నాలుగేళ్ళు వాడుకొని ఇలా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.

ఈ మాటలన్నీ నాలుగు గోడల మధ్య పోలీస్ బందోబస్‌నత నడుమ అన్నారు. కాబట్టి బ్రతికిపోయారని, అదే గ్రామాల్లో, జనాల్లో అంటే ఈ పరిణామం వేరే తీరుగా ఉండేదన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం చేస్తే ఎదుర్కొంటామని తెలిపారు. ఈ నెల15వ తేదీన వైరాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గంలో అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పొంగులేటి వర్గం నియోజకవర్గ నాయకులు మిట్టపల్లి నాగి, గుగులోతు శ్రీను, వెంకటరెడ్డి, పరికపల్లి శ్రీనివాసరావు, అజ్మీర నరేష్, గుండ్ల కోటేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, పోలా శ్రీనివాసరావు, శ్రీనాదరాజు నాగరాజు, ఎల్లంకి చిననన నాగేశ్వరరావు, కనిగంటి గడల నరేందర్‌నాయుడు, ఇజ్జగాని శివ, షేక్ జాన్‌పాషా, జాలాది రామకృష్ణ, ఎర్రా రామారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8

మంగలితండాకు చెందిన బానోతు కుమారి బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి ఉమాశంకర్, నేతలు నివాళులర్పించారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బానోతు మల్సూరును ఎంఎల్ఏ రాములునాయక్ ఫోన్ ద్వారా పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, పార్టీ మండల నాయకులు అజ్మీర వీరన్న, సర్పంచ్ పిల్లల మర్రి స్వర్ణ వీరన్న, వాంకుడోతు నరేష్, డేగల ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షులు దారావత్ రాంబాబు, కల్తీ అరుణ పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్, సిబ్బంది

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దారావత్ చేతన్‌కుమార్, అజ్మీర శశికాంత్‌ను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. జనవరి 25న జరిగిన ఆలిండియా జెఇఇ మెయిన్స్‌లో చేతన్‌కుమార్ 89శాతం మార్కులు సాధించారు అదేవిధంగా అజ్మీర శశికాంత్ 46శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించటం అభినందనీయమన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని



అర్హత సాధించి మంచి భవిష్యత్ పొందాలని ఆకాంక్షించారు.

## ఓణీల వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8



అప్పాయిగూడెంలో బుధవారం యాదిల్లపల్లి పూర్ణచందర్‌రావు సరిత కూతుర్లు సుకన్య, శ్రీలేఖ, సువర్ణల ఓణీల వేడుకల్లో బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర వీరన్న, మండల నేతలు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు నరేష్, అజ్మీర బిచ్చానాయక్, సూర్యం, వెంకటేశ్వర్లు, పులసం లక్ష్మయ్య, సత్యం పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8

విశాఖ పట్నం స్టీలు ప్లాంటు అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం విఎస్‌టి కాంట్రాక్టర్‌కు కార్మికులు డిమాండ్ నోటీసు అందజేసారు. గత 30 సంవత్సరాలుగా కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్నామని, నెలకు 26 పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత 30 ఏళ్లుగా రైల్వే సైడింగ్‌లో పనిచేస్తున్నామని తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరారు ప్రతికార్మికునికి పిఎఫ్ సౌకర్యం కల్పించటంతోపాటు బీమా, పది శాతం బోనస్ కల్పించాలని



డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జి నరసింహారావు, బాదావత వీరు, ఖైరుద్దీన్, ఇబ్రహీం, ప్రకాష్, వీరు, కోయిల శ్రీనివాసరావు, గుర్రం వెంకన్న, కాంట్రాక్టు కార్మికులు రవికుమార్, హుస్సేన్, కళావతి, వీరన్న, ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఇబ్రహీం పాల్గొన్నారు.

# మండలంలో హాథ్ సే హాథ్ భారత్ జోడో యాత్ర ప్రారంభం



కల్లూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

ఏఐసిసి మరియు టిపిసిసి పిలుపు మేరకు రాహుల్‌గాంధి భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సంభాని చంద్రశేఖర్ బుధవారం కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి, యర్రబంజర, రామకృష్ణాపురం, పుల్లయ్య బంజర్ గ్రామాలలో మొదటి విడత ప్రచారంలో భాగంగా హాథ్ సే హాథ్ భారత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, గడప గడపకు ప్రచారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు, ప్రజలు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన వివిధ సంక్షేమ పథకాలను, నాటి నీతివంతమైన పాలన గురించి, సాధించిన ప్రగతిని వివరించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ పిసి డిప్యూటి కన్వీనర్ కొండూరు కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, రామిశెట్టి మనోహర్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, మండల బిసి సెల్ నాయకులు పుల్లారావు, కత్తి మాధవరెడ్డి, తోట జనార్ధన్, శీలం శ్రీనివాసరెడ్డి, తేళ్ళూరి రామకృష్ణ, దారా రంగా, హలావత్ వెంకటేశ్వర్లు, తుమ్మూరు లక్ష్మారెడ్డి, వైకుంఠ బాబురావు, బానోతు మంజు, ఎక్కిరాల ప్రభాకర్, తేళ్ళూరి లక్ష్మయ్య, పాయ్‌పూర్ శర్మ, చుక్కా, గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే రెండు నెలలో టార్గెట్‌ను పూర్తి చేయండి

## సింగరేణి డైరెక్టర్ బలరాం

సత్తుపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:

రానున్న రెండు నెలల్లో ఇచ్చినటువంటి టార్గెట్‌ను పూర్తి చేయాలని జీకేఆర్ మరియు సుశి కంపెనీల యజమానులకు సింగరేణి డైరెక్టర్ ఎస్. బలరాం ఐఆర్ఎస్ (ఫైనాన్ అండ్ పీఏ అండ్ డబ్ల్యూ) సూచించారు. బుధవారం జేవీఆర్ ఓసీ, జీకేఆర్ మరియు సుశీ కంపెనీల వ్యూ పాయింట్‌ను డైరెక్టర్ బలరాం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి అంతరాయం లేకుండా ఇచ్చిన టార్గెట్‌ను అనుకున్న సమయానికి పూర్తి చేయాలని, ఏదైనా ఎక్యూప్మెంట్ అవసరమైతే వెంటనే దిగుమతి చేసుకోవాలని, బొగ్గు రవాణా విషయంలో ఎవరికీ అంతరాయం లేకుండా ఎవరు బాధ్యతలు వారు నిర్వహిస్తూ నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఏరోజు ఉత్పత్తి అయిన బొగ్గును



అదే రోజు ఉత్పత్తి చేయాలని, రోజుకు 10 నుంచి 11 రేకుల బొగ్గును రవాణా చేయాలని ఓసీ అధికారులకు డైరెక్టర్ సూచించారు. దీనికి స్పందిస్తూ జీకేఆర్ మరియు సుశి కంపెనీల యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు టార్గెట్‌ను సకాలంలో పూర్తి చే స్తామని డైరెక్టర్‌కు హామీ ఇచ్చారు. రైల్వే అధికారులతో సంప్రదించి వ్యాగిన్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైల్వే వారితో సంప్రదింపులు జరిపి సరఫరా చేసే విధంగా చూడాలని డైరెక్టర్ బలరాం సూచించారు. ఆయన వెంట కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్, జేవీఆర్ ఓసీ ఇంచార్జి పీవో ఎంవి. నర్సింహారావు, జేవీఆర్ ఓసీ మేనేజర్ (ఆపరేషన్) నర్సింహారావు, జేవీఆర్ ఓసీ సర్వేయర్ మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఏసీపీగా రామానుజం

సత్తుపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:



సత్తుపల్లి ఏసీపీగా బొజ్జా రామానుజంను నియమిస్తూ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏసీపీగా పని చేసిన ఎన్. వెంకటేష్ పాల్వంచ డిఎస్పిగా బదిలీ కావడంతో ఇక్కడ ఈ ఖాళీఏర్పడింది. ఈయన స్థానంలో జగిత్యాలలో ఏసీపీగా పనిచేస్తున్న రామానుజంను సత్తుపల్లి ఏసీపీగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈయన రెండు రోజులలో విధులలో చేరనున్నట్లు సమాచారం.

## ఢిల్లీ జంతర్ మంతర్‌లో సత్తుపల్లి బీసీ నేతలు



సత్తుపల్లి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:

బీసీలకు అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని బీసీలంటే ఓట్లేసే యంత్రాలు కాదని, జెండాలు మోసే కూలీలు అంతకన్నా కాదని, కులాల వారిగా బీసీల లెక్కలు తేల్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వరరావు, ఆ సంఘం జాతీయ కన్వీనర్ బుద్దా కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, ఆ సంఘంన నాయకులు లాల్ కృష్ణ, బోయిన పుల్లారావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## భాషా,వ్యాయామ ఉపాధ్యాయులపై వివక్ష తగదు

మరిపెడ,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం పదోన్నతుల్లో భాషా,వ్యాయామ ఉపాధ్యాయులపై వ్యవరిస్తున్న వివక్షత తీరు తగదని భాషా,వ్యాయమ ఉపాధ్యాయులు వెంకన్న,సురేష్‌లు ఆవేదన వ్యక్తం చెశారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతరాంపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ బదిలీలు, పదోన్నతులతీరుపై9,10 తరగతులను బహిష్కరించి నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గ్రేడ్-2 పండితులను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ముందుగా భాషా వ్యాయమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన తర్వాతనే మిగిలిన పోస్టులను భర్తీ చెయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియాబేగం, ఉమాదేవి,రాజకుమారిలు పాల్గొన్నారు.

## బాల వికాస్ ఆధ్వర్యంలో న్యూటిష్రన్ ఫుడ్ పంపిణీ

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:

స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి అధ్యక్షతన బుధవారం బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు న్యూట్రిషన్ ఫుడ్ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాంమ్మూర్తి మాట్లాడుతూ మారు మూల గిరిజన ప్రాంతంలో బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవలందించడం అభినందనీయమన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు ఆరోగ్య వంతంగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియబీ సలీం,జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత, బాల వికాస్ ఫౌండేషన్ మేనేజర్ మంజుల రెడ్డి, ఎంపీపీ అంతంటి విజయ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్ వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.




## బోసు మృతిపట్ల ఎమ్మెల్యే సండ్ర తీవ్ర సంతాపం

కల్లూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



కల్లూరు పట్టణంలో గతంలో వర్క్ ఇన్స్‌పెక్టర్‌గా చాలా కాలం పనిచేసిన ఖమ్మం మమత మెడికల్ కాలేజి రోడ్‌కు చెందిన సాదినేని బోసు (78) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతిచెందారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బోసు కుటుంబ సభ్యులతో చరవాణి ద్వారా మాట్లాడి ఓదార్చారు. బోసు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు బోసు భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమండల ప్రసాద్, డీసీసీబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన పూర్తి



కల్లూరు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 10, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు 8, 750 మంది విద్యార్థులకు సంబంధించిన నాలుగు ఎఫ్‌ఏ పరీక్షలు, స్లిప్ టెస్ట్‌లకు సంబంధించిన అంతర్గత మార్కులను గత మూడు రోజులుగా రెండు బృందాలుగా ఉండి, ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాధవరావు, సుజాతలు రెండు బృందాలుగా పాఠశాలలకు వెళ్ళి పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన పొందుపరుస్తూ పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలలో సబ్జెక్టుల వారీగా ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయులు మౌలాలి, కృష్ణయ్య, రామాంజనేయులు, హిమబిందు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## ప్రజలందరు కంటి పరీక్షలు చేయించుకోవాలి



తల్లాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త

ప్రజలందరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపిపి దొడ్డా శ్రీను కోరారు. మండల పరిధిలోని మంగాపురం, రామచంద్రాపురం గ్రామాలలో బుధవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, మంగాపురం సర్పంచ్ వరపల్లి ఉమా, రామచంద్రాపురం సర్పంచ్ నూనావత్ కవిత, ఉదయ భాస్కర్, ఉప సర్పంచ్ నాగ నర్సింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఎఎన్ంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



***నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:***
అంగన్‌వాడీ వర్కర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు అంగన్‌వాడీ వర్కర్‌ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌ను ప్రయివేటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు తగ్గించడమే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీన చలో హైదరాబాద్, మార్చి ఒకటి, రెండు తేదీలలో జిల్లా, మండల కేంద్రాలలో జరిగే నిరసన కార్యమక్రమాలలో అంగన్‌వాడీ వర్కర్‌లు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కోటేశ్వరీ, నాయకులు కుమారి, నాగమణి, ఉమాదేవి, వెంకటరావమ్మ, అన్నపూర్ణ, రమాదేవి, రాజ్యం, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ

***ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :***
ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను బుధవారం చేతన ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో అశోక్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు చేస్తున్న సేవలను అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరానికి ఎదిగి మరి కొంద మందికి సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, శశిధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడపెంటు,





ఎస్ఎంసీ చైర్మన్ చంద్రకళ, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులు పెడితే లైసెన్స్ రద్దు చేస్తాం

**మండల వ్యవసాయ అధికారిని రాధా**

***ముదిగొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :***
మండలంలోని ఎరువుల దుకాణం యజమానులు రైతుల పట్ల బాధ్యత మరిచి అమర్యాదగా ప్రవర్తించి, ఇబ్బందులు పడితే ఎరువుల దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తానని వ్యవసాయ అధికారిని రాధా అన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచటం కోసమే ఎరువుల దుకాణాలకు లైసెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల పట్ల ఎరువుల దుకాణం యజమానులు, డీలర్లు మర్యాదగా ప్రవర్తించాలన్నారు. మొక్కజొన్న పంట సీజన్ కావడంతో రైతులకు యూరియా లాంటి ఎరువులు అధికంగా అవసరమున్నందున ప్రతి దుకాణంలో రైతులకు కావాల్సిన ఎరువులను రైతులు అడిగిన వెంటనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాకు గవర్నమెంట్ నిర్దేశించిన రేటు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు సమాచారం వస్తుంది. యూరియాను ఎక్కువ ధరకు అమ్మితే ఫెర్టిలైజర్ లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. అదే విధంగా దుకాణాల్లో స్టాక్ బోర్డులు, స్టాకు వివరాలు నమోదు చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. స్టాకు వివరాలు పాటించకుండాఆ నిబంధనలు పాటించని కొన్ని




ఎరువులు దుకాణాలకు షోకాజ్ నోటీసులు కూడా ఇస్తున్నట్లు ఏవో రాధ విలేకరులకు తెలిపారు.

# సబ్ స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

## కరెంటు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి....





***ముదిగొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :***
సమయపాలన లేని కరెంటుతో పంట నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ముదిగొండ సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు సబ్ స్టేషన్ ఎదుట కోదాడ ఖమ్మం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కరెంటు కోతలతో నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నాయని ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకి వినతిపత్రం అందజేసిన ఫలితం ఉండటం లేదని కనీసం ఎప్పటి నుండి ఎప్పటి దాకా కరెంటు ఉంటుందో కూడా చెప్పలేని పరిస్దితులలో విద్యుత్ అధికారులు ఉండటం చాలా దురదృష్టకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా గంటసేపు ప్రధాన రహదారిపై రైతులు బైటాయించగా వాహనాలు కిలోమీటర్ మేరా నిలిచిపోయాయి. స్పందించిన విద్యుత్ అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడడంతో రైతులు నిరసనను విరమించుకున్నారు.

***– భాణాపురం సబ్ స్టేషన్ ఎదుట రైతుల నిరసన***

మండలంలోని భాణాపురం గ్రామంలో రైతులు వల్లబి ముదిగొండ ప్రధాన రహదారిపై భైఠాయించి తమ నిరసనను వ్యక్తంచేశారు. విద్యుతన కోతలతో పంట పొలాలు ఎండిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




# నేటి నేలకొండపల్లి దిగ్బంధనం వాయిదా



***నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:***
ఈ నెల 9వ తేదీన తిరుమలాపురం గ్రామ గిరిజన రైతులు చేపట్టనున్న నేలకొండపల్లి దిగ్బందనాన్ని రెవెన్యూ ఉన్నతాధికారుల హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేసారు. తిరుమలాపురం గిరిజన రైతుల పొలాలకు వెళ్ళే దారిని కొందరు బడా రైతులు అక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్న విషయమై నేలకొండపల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గిరిజన రైతులు ఈ నెల 9వ తేదీన నేలకొండపల్లి దిగ్బందనం చేయనున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. దీంతో ఖమ్మం ఆర్‌డివో రవీంద్రనాథ్ ఇతర అధికారులతో హుటాహుటిన బుధవారం తిరుమలాపురం గ్రామంకు తరలి వచ్చి గిరిజన రైతులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తిరుమలాపురం గ్రామ కంఠం నాలుగు ఎకరాలు, దేవాదాయశాఖ భూమి 20కుంటలు, గిరిజన రైతుల పొలాలకు వెళ్ళే దారి విషయమై ఆర్‌డివో రవీంద్రనాథ్‌కు వారు ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందచేసారు. ఈ విషయమై స్పందించిన ఆర్‌డివో రవీంద్రనాథ్ తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో గిరిజన రైతులు తాత్కాలికంగా నేలకొండపల్లి దిగ్బందనాన్ని వాయిదా వేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిబోయిన ఉపేందర్. పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా యువత స్నేహ సంబంధాలు పెంచుకోవాలి



***నేలకొండపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:***
క్రీడల ద్వారా యువకులు పరస్పరం స్నేహ సంభందాలను పెంపొందించుకోవాలని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. శివరాత్రి పర్వదినోత్స వంను పురస్కరించుకుని బోదులబండ గ్రామం నందు బుధవారం రాయల యువసేన ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్ధాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ఆడి ప్రారంభిచారు. అంతకు ముందు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కట్టెకోల సుధాకర్, పలువురు మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్‌నాయకులు పాల్గొన్నారు.

# 16న ఐటీడీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా

***ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త:***
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూర్‌నాగారం పరిధిలోగల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈనెల 16న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10. గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో అంకిత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హత పదోరతగతి, ఇంటర్మిడియట్‌పీజీ, ఐటీఐ, డిప్లొమో,బీఫార్మసీ, ఎంఫార్మసీ, డి ఫార్మసీ, ఎంబీఏ విద్యార్హత ఉండాలని, వయస్సు 18 నుంచి 35 ఏళ్ల ఉన్న వారు అర్హులని అన్నారు.

# ప్రచార వాహిక..సోషల్ వేదిక

**సామాజిక మాధ్యమాలతో పార్టీల ఫోకస్**

**అధికార,ప్రతిపక్ష పార్టీలకు ప్రత్యేక సోషల్ వింగులు**

**వాటిద్వారా జోరుగా ప్రచార కార్యక్రమాలు**

**ప్రత్యర్థులపై విమర్శలకు ఉపయోగించేకుంటున్న నేతలు**

కరకగూడెం,ప్రభాతవార్తః

రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి.ఏదో ఒక కార్యక్రమం పేరుతో ఆయా పార్టీల నేతలు నిత్యం జనం మధ్య తిరుగుతున్నారు.తమ కార్యక్రమాలతో పాటు ప్రత్యర్ధి పార్టీలు,ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూ వీడియోలు,ఫోటోలతో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఆయా పార్టీలకు సోషల్ మీడియా వింగులు ఉన్నాయి.ప్రతి దానిని సామాజిక మాధ్యమాల్లో క్షణాల్లో వైరల్ చేస్తున్నారు.కొందరు నేతలు,వారి అనుచరులు సామాజిక మాధ్యమాల మీదే ఆధారపడుతున్నారు.ప్రతీ ఇంట్లో, ప్రతీ ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్లు ఉండటంతో తమకు సంభందించిన సమాచారం వీలైనంత ఎక్కువ మందికి చేరేలా ఆయా పార్టీల నేతలు సోషల్ మీడియా వింగులతో వైరల్ చేస్తున్నారు.సామాజిక మాధ్యమాల్లో సొంత ప్రచారం చేసుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూనే,ప్రత్యర్థులను వదలడం లేదు.ఏచిన్న అవకాశం దొరికినా ప్రత్యర్థులపై విమర్శలు ఎక్కు పెడుతున్నారు.వారి బలహీతలను



ఎత్తిచూపుతున్నారు..

**జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ..**

జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా 3 అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండగా ఎంపీ కూడా అధికార పార్టీకి చెందినవారే.ఇటీవల కాలంలో వారంతా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు సంక్షేమ పథకాలను లబ్దిదారులకు పంపిణీ చేయడంలో నిత్యం ఉళ్లను చుట్టేస్తున్నారు.ఆయా కార్యక్రమాలకు సంభ ందించి ఎమ్మెల్యేల అనుచరులు ఫోటోలు,వీడియోలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.అలాగే ప్రభుత్వ కార్యక్రమాలకు సంభం




దించి కూడా పెద్దఎత్తున పోస్టులు పెడుతున్నారు. ఇదే సమయంలో ప్రతి పక్ష పార్టీలకు చెందిన నేతలు చేపట్టే కార్యక్రమాలకు సంబందించి కూడా వారి అనుచరులు పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు.అదేవిధంగా పార్టీ టికెట్ కోసం ఆశిస్తున్నవారి అనుచరులు సైతం సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్నారు. ఎప్పటి కప్పుడు వారు పాల్గొనే కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నారు.అలాగే సోషల్ మీడియాలో తమకు వ్యతిరేకంగా వచ్చే పోస్టింగులను చూసి వాటిని తిప్పికొడుతూ కౌంటర్లు ఇస్తున్నారు.

**పత్రికల క్లింపింగులతోనూ.**

ప్రభుత్వ కార్యక్రమాలకు సంబందించి పత్రికల్లో వచ్చే పాజిట్యూ కథనాలను అధికార పార్టీకి చెందిన నేతలు రంగులద్ది సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు ఇదే సమయంలో ప్రభుత్వ పథకాల్లో అక్రమాలు,సమస్యలపై వచ్చే కథనాల క్లిప్పింగులను ప్రతి పక్ష పార్టీలు విస్తృతంగా వైరల్ చేస్తున్నాయి. సామాజిక మాధ్య మాలను వాడుకోవడంలో అన్ని పార్టీలు పోటీ పడుతున్నాయి.వాటి కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకొని దూసుకు పోతున్నాయి.

సోషల్ మీడయా.క్షణాల్లో లక్షల మందిని చేరుకునే ఓ బలమైన వేదిక మన అభిమతాన్ని అందరికీ తెలపగలిగే వాహిక.అందుకే రాజకీయ పార్టీలన్ని దీనిపై ఫోకస్ పెట్టాయి.అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, యుట్యూబ్ తధితర మాధ్యమాల ద్వారా ప్రజలతో నిరంతరం కనెక్ట్‌టై ఉంటున్నారు.తాము చేపట్టిన కార్యక్రమాలతో పాటు ప్రత్యర్ధి పార్టీలపై విమర్షలు గుప్పించేందుకు వినియోగించు కుంటున్నారు.అంతే కాకుండా తమ భావాలన స్వేఛ్చగా వ్యక్తీకరిస్తున్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- విద్యార్థుల గైర్హాజరుపై డీఈవో సీరియస్**

**- ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తేనే మంచి విద్యను అందిస్తారు**

**- రామవరం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన డీఈవో**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 - ప్రభాతవార్త:

విద్యాలయాలు చదువు నేర్పే దేవాలయాలని, పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాధికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక రామవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు శ్రద్దగా చదివి



ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పిల్లలతో మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే మనిషికి మంచి జీవితాన్ని ప్రసాదించగలదని, సరైన చదువులేని వారిని సమాజం కూడా సరిగా గుర్తించదని అన్నారు. పాఠశాల ప్రార్థనా సమయానికి ముందే పాఠశాలకు చేరుకున్న ఆయన పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. టీచర్లు సమయ పాలన పాటిస్తేనే పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తారని అన్నారు. పాఠశాలల్లో పిల్లల క్రమశిక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని హెచ్ఎంలకు సూచించారు. అనంతరం రామవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అందరూ కలిసి పిల్లల హాజరు పెంచాలని, దీనికి తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు పాల్గొన్నారు.

# దేవాదాయ అధికారి సమతపై అధికార పార్టీ నాయకుడు బెల్లం వేణు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలి

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ః

దేవాదాయ అధికారి సమతపై అధికార పార్టీ నాయకుడు బెల్లం వేణు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని, అతనిని వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని ప్రజలు, మహిళా సంఘం, పీఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ శిరోమణి, పీవోఎల్ జిల్లా అధ్యక్షులు గంట శ్రీనులు డిమాండ్ చేశారు. బుధవారం గవర్నమెంట్ హాస్పటల్ చికిత్స పొందుతున్న సమతను పీవోడబ్ల్యు పీవోఎల్ బృందం పరామర్శించారు. ఈ సందర్భంగా సీహెచన శిరోమణి గంట శ్రీను మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను



అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులు చేయకుంటే బెదిరించటం లేదంటే ఉద్యోగాలను తీసేస్తామని మాట్లాడటం తీవ్రమైన తప్పని వారన్నారు. ఇప్పటికే అది అవసరం లేకపోయినా అధికార పార్టీ నాయకుల జ్యోం చేసుకోవడం నీతి బాహ్యామైన చర్య అని వారు విమర్శించారు. బెల్లం వేణు ఒక నియంతలాగా ఒక మహిళా ఉద్యోగిపై మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఆమె చావు బతుకుల మధ్యన ఉంటే కనీసం పట్టించుకోకుండా ఆమెను బెదిరించటం ఏమి చేసుకుంటారో చేసుకోండి. మాదే రాజ్యం అని మాట్లాడుతున్నారని వారు అన్నారు. కావున మహిళా ఉద్యోగుల యొక్క మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అదికారులు హెచ్చరించారు. మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఝాన్సీ జిల్లా నాయకులు చైతన్య పీఓఎల్ జిల్లా నాయకులు చందు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ కటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శిరీష**

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు వారికుటుంబ సభ్యులతోపాటు ప్రజలందరూ సద్వినియోగం చే సుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యా ధికారిణి డాక్టర్ శిరీష అన్నారు. బుధవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కార్యాలయంలో పనిచేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పని ఒత్తిడి వలన మరియు మానసికంగా ఆలోచించుకుంటూ ఉండడం వలన కంటిచూపుపై ఎక్కువ ప్రభావం చూపి, అంధత్వం ఏర్పడే సూచనలు ఉన్నందున ప్రతి ఒక్కరూ కండ్ల పరీక్షలను చేయించుకుని అంధత్వ రాకుండా తగిన జాగ్రత్తలు చూసుకున్నప్పుడే మనకు ఎటువంటి ఇబ్బందులు కలగవని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కంటి చూపు ఏర్పడేలా చేయడమే సీఎం కేసిఆర్ ధ్యేయమని, లక్షలు ఖర్చు పెట్టి కంటి వైద్యం చేయించుకోలేని లక్షలాది మంది పేద ప్రజలందరికి ఉద్యోగులకు, వందరోజుల్లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేపట్టేలా కార్యాచరణ చేసినట్లు, ప్రతి రోజు కంటి పరీక్షలు చేస్తూ కంటి వెలుగు అనగానే కంటి చూపు పరీక్ష అనే తాత్కాలిక తేలిక భావం ఉంటుందని, కానీ ప్రతి మనిషికి కంటి చూపు ఎంత అవసరం అనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. నివారించలేని అంధత్వాన్ని మనం పరీక్షలు ద్వారా చేసుకుని వెంటనే నివారంచుకోవాలని అన్నారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయంలోని వివిద విభాగాలకు చెందిన యూనిట్ అధికారులు, ఉద్యోగులు, డ్రైవర్లు 150 మంది కంటిపరీక్షలు చేసుకోగా దృష్టి లోపం ఎక్కువగా ఉన్నవారికి త్వరలో కళ్లజోళ్ల అందజేస్తామని, తక్కువ ఉన్నవారికి వెంటనే కళ్ళజోడ్లు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.వినయ్, పీఎంవో వినయ్‌కుమార్, హెచ్.వీ.సంధ్యావాణి, ఏఎన్ఎంలు కే.నాగమణి, విజయలక్ష్మి, డీఈవో యాకూబ్‌రెడ్డి, ఆశావర్కర్లు రమాదేవీ, పార్వతి, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.